# క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

హైదరాబాద్
5-3-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:15
సంచిక: 353

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## ఇజ్రాయిల్ దాడులకు దీటుగా
# ఇరాన్ బాంబులు

### ఐదోరోజూ పరస్పర దాడులు

- టెహ్రాన్ ప్రార్థనా మందిరంలో ఖమేనీ భౌతిక కాయం
- మూడ్రోజుల పాటు ప్రజల సందర్శనకు అనుమతి
- శ్రీలంక తీరంలో ఇరాన్ నౌకపై దాడి
- 101 మంది గల్లంతయినట్లు సమాచారం
- ఇరాన్ యుద్ధ నౌకను మేమే ముంచేశాం
- అమెరికా రక్షణశాఖ మంత్రి పీట్ హెగ్సెత్



**టెహ్రాన్,(క్రైమ్ మిర్రర్):** ఇరాన్, అమెరికా–ఇజ్రాయెల్ సంయుక్త కూటమి మధ్య యుద్ధం ఐదోరోజైన బుధవారంనాడు మరింత తీవ్రమైంది. దీంతో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు అంతకంతకూ పెరుగుతున్నాయి. ఇరాన్ క్షిపణి లాంచర్లు, ఆయుధ ఫ్యాక్టరీలను టార్గెట్ చేస్తూ ఇజ్రాయెల్ దాడులు జరుపుతోంది. ఇరాన్‌లోని ఉర్మియా, కెర్మాన్‌షా నగరాలకు కూడా దాడులను విస్తరించింది. తూర్పు టెహ్రాన్‌లో భారీ పేలుడు శబ్దాలు వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో ఇజ్రాయెల్‌తో సహా గల్ఫ్ దేశాల్లోని అమెరికా

- మిగతా 2వ పేజీలో



## ఇరాన్ నేతగాఖమేనీ కుమారుడు ముజ్తబా?

- అధికార మార్పిడి జరిగిందని ప్రచారం
- అధికారికంగా వెల్లడించడమే తరువాయి

**టెహ్రాన్, క్రైమ్ మిర్రర్:** అమెరికా–ఇజ్రాయెల్ సంయుక్త దాడుల్లో సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీఖమేనీ మరణించడంతో

## జైలు నుంచి విడుదలయిన
# బాల్క సుమన్

- క్యాతన్‌పలల్లిలో మంత్రి వివేక్ గూండాగిరీ
- బాల్క సుమన్ ఫైర్



**మంచిర్యాల క్రైమ్ మిర్రర్:** బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆదిలాబాద్ జైలు నుంచి బెయిల్‌పై విడుదలయ్యారు. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నిక సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్ సహా బీఆర్ఎస్ నాయకులపై పెట్టిన అక్రమ కేసులో

## భారత్ చేరుకున్న ఫిన్‌లాండ్ అధ్యక్షుడు

### విమానాశ్రయంలో స్టబ్‌కు ఘనంగా స్వాగతం

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** ఫిన్‌లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ భారత్ విచ్చేశారు. నాలుగు రోజుల పర్యటనలో భాగంగా బుధవారం మధ్యాహ్నం ఆయన ఢిల్లీ చేరుకున్నారు. విమానాశ్రయంలో ఆయనకు కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ ఆధ్వర్యంలోని బృందం ఘన స్వాగతం పలికింది.







# వైసీపీ ఫైర్
# బ్రాండ్ ఎక్కడ?

- జాడ లేని మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్
- అంబటిని పరామర్శించిన వైసీపీ నేతలు
- ఒక్క అనిల్ తప్ప..



“ ఏపీ రాజకీయాలకు ఎన్నికలతో పని ఉండదు. నిత్యం హాట్ హాట్ గానే ఉంటాయి. ప్రస్తుతం పరిస్థితి అలానే ఉంది. ముఖ్యంగా టీటీడీ లడ్డు కల్తీ వ్యవహారం ఏపీ రాజకీయాలను నిత్యం వేడి గానే ఉంచుతోంది.. ముఖ్యంగా మాజీ మంత్రి అంబటి రాంబాబు అరెస్ట్ తర్వాత పొలిటికల్ సీన్ మారింది. టిటిడి నెయ్యి కల్తీ విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఫ్లెక్సీలు వెలిసాయి.

**క్రైమ్ మిర్రర్, గుంటూరు:** దానిని నిరసిస్తూ అంబటి రాంబాబు ఆందోళన జరుపుతుండగా టిడిపి శ్రేణులు అడ్డుకున్నాయి. ఈ క్రమంలో అంబటి రాంబాబు సీఎం చంద్రబాబు పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. నడిరోడ్డుపై మీడియా, పోలీసుల సమక్షంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబుపై తిట్ల దండకం అందుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా దీనిపై ఫిర్యాదులు రావడంతో పోలీసులు అంబటి రాంబాబును అరెస్టు చేశారు. అక్కడి నుంచి ఏపీ రాజకీయం మరింత వేడెక్కింది. చివరకు బెయిల్ పై విడుదలయ్యారు అంబటి రాంబాబు. దాదాపు ఏపీలోని వైసీపీ నేతలంతా అంబటి రాంబాబును పరామర్శించారు.

2లో



# పెద్దలు ‘వేం’ చేశారు

- రాజ్యసభ అభ్యర్థిగా వేం నరేందర్‌రెడ్డిని ఎంపిక చేసిన కాంగ్రెస్ అధిష్టానం
- ఇప్పటికే ఖరారైన అభిషేక్ సింఘ్వీ అభ్యర్థిత్వం..
- సీఎం పట్టుదలతో సన్నిహితుడికి దక్కిన అవకాశం
- ఎట్టకేలకు ఉత్కంఠకు తెర... అంతకుముందు జూమ్‌లో మంతనాలు

2లో



# రాజ్యసభకు నితీశ్ కుమార్?

బీహార్ రాజకీయాల్లోకి తనయుడి రాక

2లో

## సింగూర్ డ్యామ్ భద్రతకు
# కట్టుదిట్టమైన చర్యలు

### త్వరలోనే స్వయంగా డ్యామ్ ను సందర్శిస్తా.. ప్రాజెక్టుల భూసేకరణకు 5000 కోట్లు

- జూన్ 2 నాటికి భూసేకరణ పూర్తి
- పాలెం వాగు ప్రాజెక్ట్ గేట్లు,రెగ్యులేటర్ సమస్యలను పరిష్కరిస్తా
- ప్రాజెక్ట్ పరిస్థితిని క్షేత్రస్థాయిలో వెళ్లి సమీక్షించండి
- అధికారులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలు
- ప్రాజెక్టులపై మంత్రులు, అధికారులతో సచివాలయంలో సమీక్ష



**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** సింగూర్ డ్యామ్ భద్రత ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యమని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్ మహానగరానికి ప్రాణాధారంగ నిలిచిన సింగూర్ ప్రాజెక్టు పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. స్వయంగా తాను సింగూర్ ప్రాజెక్టును సందర్శించి పరిస్థితిని పూర్తిస్థాయిలో

2లో

## హోంమంత్రి అమిత్ షాతో సిఎం రేవంత్ భేటీ

- ఇటీవల నక్సల్స్ లొంగుబాటు తదితర విషయాల ప్రస్తావన
- సిఎంను, డిజిపి బృందాన్ని అభినందించిన అమిత్ షా



**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి న్యూఢిల్లీ పర్యటన బిజీ బిజీగా సాగుతోంది. బుధవారం రాత్రి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో

2లో



## పింఛన్లు
# రూ.500 పెంపు!

- ప్రస్తుతం రూ.2,016 ఉన్న చేయూత పింఛన్
- విడతల వారీగా రూ.4 వేలకు పెంచనున్న ప్రభుత్వం
- బడ్జెట్‌లోనూ ఇందుకు అనుగుణంగా కేటాయింపులు
- ప్రస్తుతం ఏడాదికి రూ.11,400 కోట్లు అవుతున్న ఖర్చు
- రూ.500 పెంచితే అదనంగా రూ.2500 కోట్లు అవసరం

# హోంమంత్రి అమిత్ షాతో సిఎం రేవంత్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. అందుకోసం అమిత్ షా నివాసానికి ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి చేరుకున్నారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలు చర్చించినట్లు తెలుస్తోంది. సీఎం వెంట తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి, ఎస్ఐబీ ఐజీ సుమతి, ఇంటెలిజెన్స్ అదనపు డైరెక్టర్ విజయ్ కుమార్ ఉన్నారు. ఇటీవల పలువురు మావోయిస్టు అగ్రనేతలు దేవ్ జీ అలియాస్ తిప్పిరి తిరుపతి, మల్లా రాజిరెడ్డి, నూనె నర్సింహరెడ్డి తదితరులు తెలంగాణ ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. ఈ విషయాన్ని సిఎం రేవంత్, డిజిపిలు కేంద్రహోంమతం÷-రి అమిత్ షాకు వివరించినట్లు తెలుస్తోంది. తెలంగాణకు సంబంధించి నక్సల్స్ నిర్మూలన జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అమిత్ షా సిఎం రేవంత్‌ను, డిజిపి బృందాన్ని అభినందించారు. దేశంలో మావోయిస్టులు నిర్మూలించేందుకు కేంద్రం నిర్దేశిరచుకున్న లక్ష్యం ఆపరేషన్ కగార్ మరికొద్ది రోజుల్లో ముగియనుంది. అలాంటి వేళ.. మార్చి మొదటి వారంలో అగ్రనేతలంతా ఒకేసారి తెలంగాణ ప్రభుత్వం ఎదుట లొంగిపోవడం దేశవ్యాప్తంగా చర్చ జరిగింది. అలాగే మావోయిస్ట్ పార్టీ కార్యదర్శి గణపతి అలియాస్ ముప్పాళ్ల లక్ష్మణ రావు నేపాల్‌లో ఉన్నారంటూ వార్త కథనాలు వెలువడ్డాయి. ఆయన ప్రస్తుతం వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్నారని సదరు కథనాల్లో స్పష్టం చేశారు. ఆయన్ని స్వదేశం తీసుకొచ్చేందుకు తెలంగాణ పోలీసులు ఇప్పటికే రంగంలోకి దిగారాంటూ ప్రచారం సాగుతోంది. ఇంకోవైపు దశాబ్దాలుగా అజ్ఞాతంలో ఉన్న గణపతి లొంగిపోవాలంటూ ఆయన సోదరుడు ఇప్పటికే మీడియా ద్వారా కోరిన విషయం విదితమే. ఈ మావోయిస్ట్ అగ్రనేతలు ఆసిఫాబాద్ అడవుల్లో పోలీసులు ఎదుట లొంగిపోయారు.

# పింఛన్లు రూ.500 పెంపు!

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు చేయూత పథకం కింద ఇస్తున్న పింఛన్ ను పెంచాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. వృద్ధులు, ఒంటరి మహిళలు తదితరులకు ప్రస్తుతం నెలకు రూ.2016గా ఇస్తున్న పింఛన్ ను రూ.4,000 చేసే యోచనలో ఉంది. అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా.. ఈ మొత్తాన్ని ఒకేసారి కాకుండా విడతల వారీగా పెంచాలన్న అభిప్రాయంతో ఉంది. ఇందులో భాగంగా తొలి విడతగా రూ.500 పెంచనుంది. ఇందుకోసం వచ్చే బడ్జెట్ లో కేటాయింపులు కూడా చేయనుంది. సెంబ్లీ ఎన్నికల సమయంలో రాష్ట్రంలోని వివిధ వర్గాలకు 'ఆరు గ్యారంటీల' పేరుతో కాంగ్రెస్ పార్టీ పలు హామీలు ఇచ్చింది. అధికారంలోకి వచ్చాక మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత, రూ.500కే గ్యాస్ సిలిండర్, సన్నబియ్యం వంటి హామీలను అమలులోకి తెచ్చింది. మరికొన్ని హామీలు నెరవేర్చాల్సి ఉండగా.. ముందుగా చేయూత పింఛన్ల పెంపు చేపట్టాలని రేవంతరెడ్డి సర్కారు భావిస్తోంది. ఈ పథకం ద్వారా ప్రస్తుతం వృద్ధులు, ఒంటరి మహిళలు, ఎయిడ్స్ రోగులు, డయాలసిస్ రోగులు, చేనేత కార్మికులు, గీత కార్మికులు, బీడీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం నెలకు రూ.2016 చొప్పున పింఛన్ ఇస్తోంది. దివ్యాంగులకు రూ.4016 చొప్పున పింఛన అందజేస్తోంది. కానీ, ఎన్నికల సమయంలో చేయూత పింఛనను రూ.4 వేలకు, దివ్యాంగుల పింఛనను రూ.6 వేలకు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. కొద్దికాలంగా దీనిపై ఇటు ప్రభుత్వంలోనూ, అటు పార్టీలోనూ పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నట్లు తెలుస్తోంది. మంత్రులు, ఎమ్మెల్యేలు గ్రామాలకు వెళ్లినప్పుడు పింఛన్ల పెంపునకు సంబంధించి ఆయా వర్గాల



నుంచి ప్రశ్నలు ఎదురవుతున్నాయి. దీంతో ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో ఈ హామీని కొంతకాలం ఆగాక నెరవేర్చడమా? లేదంటే ఇప్పటి నుంచే విడతల వారీగా పింఛన పెంచుతూ వెళ్లడమా? అని ఉన్నత స్థాయిలో చర్చ జరిగినట్లు సమాచారం. విడతలవారీగా పెంచితే.. తొలి విడతలో రూ.500 పెంచాలన్న అభిప్రాయంతో ప్రభుత్వం ఉందని తెలుస్తోంది.

**42.7 లక్షల మందికి పింఛను..**

2024 సామాజిక సర్వే లెక్కల ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం 42.7 లక్షల మందికి పింఛను అందుతోంది. ఇందుకోసం ప్రతి నెలా రూ.950 కోట్ల వరకు ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. ఈ పింఛన్ ను ప్రస్తుతానికి రూ.500 చొప్పున పెంచితే.. నెలకు సుమారు రూ.210 కోట్లు అదనంగా అవసరమవుతాయి. అంటే ఏడాదికి రూ.2500 కోట్లకు పైగా భారం ప్రభుత్వంపై పడనుంది. దీనిపై తుది నిర్ణయానికి వచ్చాక బడ్జెట్‌లో కూడా ప్రస్తావించే అవకాశాలున్నాయి. తొలి విడతలో పెంచాలని భావిస్తున్న మొత్తాన్ని కూడా కలిపి బడ్జెట్‌లో కేటాయింపులు చేయనున్నట్లు తెలుస్తోంది. కాగా, దివ్యాంగుల ఫింఛన్ పొందేవారు రాష్ట్రంలో తక్కువ సంఖ్యలోనే ఉన్నారని, వీటి వరకు కొంత ఎక్కువ మొత్తం పెంచాలన్న విజ్ఞప్తులు కూడా ప్రభుత్వానికి వచ్చాయి. కానీ, అందరికీ ఒకే విధంగా, సమ స్థాయిలోనే పెంచాలని ప్రభుత్వం ప్రాథమికంగా ఒక అభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం. చేయూత ఫించన్లను ఇలా విడతల వారీగా పెంచుతూ వచ్చే ఎన్నికల నాటికి రూ.4 వేలకు తీసుకెళ్లాలన్న యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై ఇప్పటివరకు అధికారుల స్థాయిలో మాత్రం చర్చలు మొదలుకాలేదు. ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకున్నాకే తమకు సమాచారం చేరుతుందని ఉన్నతాధికారి ఒకరు పేర్కొన్నారు.

**కూల్చివేతల నుంచి దృష్టి మరల్చడానికే..**

రాష్ట్రంలో ఇన్నాళ్లుగా వినిపించని చేయూత ఫించన్ పెంపు అంశం మళ్లీ తెరమీదకు రావడానికి కారణం.. ప్రభుత్వం పాలనలో భాగంగా చేపడుతున్న పలు కార్యక్రమాలు వివాదాస్పదం అవుతుండడమేనని తెలుస్తోంది. గాంధీ సరోవర్ కోసం అపార్టుమెంట్లను కూల్చి వేయాలని నిర్ణయించడం, ఖమ్మం జిల్లాలో భూదాన్ భూముల్లో కట్టారంటూ పేదల ఇళ్లను కూలగొట్టడంపై ప్రజల్లో విమర్శలు వస్తున్నాయి. దీంతోపాటు ఆరు గ్యారంటీల్లోని పలు హామీలు ఇంకా అమలుకు నోచుకోకపోవడంపైనా ప్రజల్లో అసంతృప్తి మొదలైంది. ఈ నేపథ్యంలో ఇన్ని అంశాల నుంచి ప్రజల దృష్టి మళ్లించాలని నిర్ణయానికి వచ్చినట్టు, పింఛన్ల పెంపు ద్వారా చర్చ పుర్తిగా వాటిపైనే జరిగేలా చూడాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.

# వైసీపీ ఫైర్ బ్రాండ్ ఎక్కడ?

కానీ ఒకే ఒక్క మాజీమంత్రి అనిల్ కుమార్ యాదవ్ కనిపించకపోవడం ఇప్పుడు హాట్ టాపిక్ అవుతుంది.

**క్యూ కట్టిన వైసీపీ నేతలు..**

అంబటి రాంబాబు అరెస్టును వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీరియస్ గా తీసుకుంది. అయితే అంబటి అరెస్టును కాపులకు జరిగిన అన్యాయంగా చెప్పుకొచ్చారు జగన్మోహన్ రెడ్డి. అంబటి రాంబాబు బెయిల్ పై విడుదలైన తర్వాత కాపు నేతలు ఆయనను పరామర్శించేందుకు క్యూ కట్టారు. అంతకుముందే ఆయన కుటుంబ సభ్యులను సైతం పరామర్శించిన వారు ఉన్నారు. అయితే రాష్ట్రంలోని దాదాపు నేతలంతా అంబటి కుటుంబాన్ని పరామర్శించారు. నిన్ననే మాజీ మంత్రి కొడాలి నాని సైతం పరామర్శించారు. ప్రభుత్వంపై విమర్శలు చేశారు. అయితే నెల్లూరు జిల్లాకు చెందిన మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ కనిపించకపోవడం ఇప్పుడు హాట్ టాపిక్ అవుతోంది. ఆయన ఎందుకు రాలేదని అంతర్గతంగా చర్చ నడుస్తోంది.

**మొన్నటి ఎన్నికల్లో మార్పు..**

మొన్నటి ఎన్నికల్లో నరసరావుపేట పార్లమెంట్ స్థానం నుంచి ఎంపీగా పోటీ చేశారు అనిల్ కుమార్ యాదవ్. ఆయనపై టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన లావు శ్రీకృష్ణదేవరాయలు గెలిచారు. అయితే ఓడిపోయిన నాటి నుంచి అనిల్ కుమార్ యాదవ్ స్థానికంగా అందుబాటులో లేరు. అటు నెల్లూరు అసెంబ్లీ స్థానం ఇన్చార్జిగా వేరే నేతకు అప్పగించారు జగన్మోహన్ రెడ్డి. అలాగని అనిల్ కుమార్ యాదవ్ నరసరావుపేట పార్లమెంట్ స్థానం వైపు చూడడం లేదు. ప్రస్తుతం ఆయన ఇతర రాష్ట్రాల్లో వ్యాపారాలు చేసుకుంటున్నట్లు ప్రచారం ఉంది. అయితే మధ్య మధ్యలో వచ్చి కూటమి ప్రభుత్వం పై విమర్శలు చేస్తూ వెళ్లిపోతున్నారు. కేసుల భయంతోనే ఆయన రాష్ట్రానికి దూరంగా ఉన్నట్లు ప్రచారం ఉంది. మరోవైపు ఆయన కోరుకున్న విధంగా నెల్లూరు సిటీ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ పోస్ట్ ఇవ్వకపోవడం వల్లే ఆయన యాక్టివ్ కావడం లేదన్న టాక్ నడుస్తోంది.

**కాంగ్రెస్ ద్వారా ఎంట్రీ..:** కాంగ్రెస్ పార్టీ ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు అనిల్ కుమార్ యాదవ్. 2009 నియోజకవర్గాల పునర్విభజనతో నెల్లూరు సిటీ, రూరల్ నియోజకవర్గాలు ఏర్పడ్డాయి. అయితే అప్పటికే అనిల్ కుమార్ యాదవ్ నెల్లూరు కార్పొరేషన్ లో కార్పొరేటర్ పదవిలో ఉన్నారు. అప్పట్లో ఆనం కుటుంబంతో మంచి సంబంధాలు ఉండడంతో రాజశేఖర్ రెడ్డి కి చెప్పి అనిల్ కుమార్ యాదవ్ కు టికెట్ ఇప్పించారు. అలా 2009లో పోటీ చేసిన అనిల్ కుమార్ యాదవ్ 90 ఓట్ల తేడాతో ఓడిపోయారు. అయితే తరువాత జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేయడంతో ఆ పార్టీలో చేరారు. జగన్మోహన్ రెడ్డి అరెస్టును నిరసిస్తూ బ్లాక్ దుస్తులతో నిరసన వ్యక్తం చేశారు. అలా జగన్మోహన్ రెడ్డికి దగ్గరయ్యారు. 2014లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నెల్లూరు అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి గెలిచారు. ఐదేళ్లపాటు వైసీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చాలా దూకుడుగా వ్యవహరించారు. అందుకే 2019లో రెండోసారి టిక్కెట్ ఇచ్చారు జగన్మోహన్ రెడ్డి. ఆ ఎన్నికల్లో గెలిచేసరికి తన మంత్రివర్గంలోకి తీసుకున్నారు. దీంతో అనిల్ కుమార్ యాదవ్ హవా నడిచింది. అయితే 2024 ఎన్నికల్లో వ్యతిరేకత ఉందని భావించి అనిల్ కుమార్ యాదవ్ ను నరసరావుపేట పార్లమెంట్ స్థానానికి పంపించారు జగన్. అక్కడ ఆయనకు ఓటమి తప్పలేదు. అయితే ఓటమి ఎదురైన తర్వాత అనిల్ కుమార్ యాదవ్ లో దూకుడు తగ్గింది. అంబటి రాంబాబును అందరూ పరామర్శించినా అనిల్ కుమార్ యాదవ్ పరామర్శించకపోవడం మాత్రం సరికొత్త చర్చకు దారి తీస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# రాజ్యసభకు నితీశ్ కుమార్?

**పాట్నా,(క్రైమ్ మిర్రర్):** బిహార్ రాజకీయాలు కీలక మలుపు తిరగబోతున్నాయని తెలుస్తోంది. తాజా ప్రచారం చూస్తుంటే ఔననే అనిపిస్తోంది. బిహార్ సీఎంగా ఉన్న నితీష్ కుమార్ సీఎం పదవికి రాజీనామా చేసి, రాజ్యసభకు వెళ్లబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇదే నిజమైతే బిహార్ రాజకీయాల్లో సంచలనం రేగడం ఖాయం. ప్రస్తుతం ఎన్డీయే ఆధ్వర్యంలోని ఉమ్మడి ప్రభుత్వం కొలువుదీరి ఉంది. బిహార్‌లో నితీష్ కుమార్ (జేడీయూ) సీఎంగా కొనసాగుతున్నారు. ఒప్పందంలో భాగంగా ఆయనకు సీఎం పదవి దక్కింది. కానీ, కూటమిలోని బీజేపీకి ఎక్కువ అసెంబ్లీ స్థానాలున్నాయి. 243 అసెంబ్లీ స్థానాలకుగాను ఎన్డీయేకు 202 సీట్లున్నాయి. అందులో అత్యధికంగా బీజేపీకి 89, ఆ తర్వాత జేడీయూకు 85, కూటమిలోని మిగతా పార్టీలకు 28 సీట్లు దక్కాయి. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి పదవి నుంచి నితీష్ తప్పుకొంటారనే ప్రచారం జరుగుతోంది. ఆయనను రాజ్యసభకు పంపాలని జేడీయూ, బీజేపీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం దీనికి కావాల్సిన పక్రియను ఇప్పటికే పూర్తి చేశారు. జేడీయూ కూడా దీనిపై అంగీకారం తెలిపింది. రాజ్యసభకు నితీష్ నామినేషన్ వేసేందుకు తగిన పత్రాలు కూడా సిద్ధమయ్యాయి. ఆయన సంతకం పెడితే చాలు.. నామినేషన్ వేసేందుకు రంగం సిద్ధమైంది. బిహార్ నుంచి జేడీయూ తరఫున రెండు రాజ్యసభ స్థానాలకు అవకాశం ఉంది. అందులో రామనాథ్ ఠాకూర్‌ను ఒక అభ్యర్థిగా ఖరారు చేశారు. రెండో అభ్యర్థి విషయంలో సస్పెన్స్ కొనసాగుతోంది. ఈ రెండో స్థానంలోనే నితీష్ రాజ్యసభకు వెళ్లే అవకాశం ఉంది. నితీష్ దీనికి పూర్తిగా అంగీకరిస్తే గురువారం నాడే నామినేషన్ దాఖలు చేస్తారు. ఇదే జరిగితే నితీష్ బిహార్‌లో చేపట్టబోయే మలిదశ 'సమృద్ధి యాత్ర' వాయిదా పడొచ్చు.

# సింగూర్ డ్యామ్ భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

సమీక్షిస్తానని ఆయన ప్రకటించారు. బుధవారం ఉదయం సహచర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ధనసరి అనసూయ సితక్క,వివేక్ వెంకటస్వామి లతో కలసి డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సచివాలయంలో ఆయన నీటిపారుదలశాఖ ఇంజినీర్లతో ఉన్నత స్థాయిలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జంటనగరాలకు తాగునీటిని సరఫరా చేస్తూ, పరిసర ప్రాంతాలకు సాగునీరూ అందిస్తున్న సింగూర్ ప్రాజెక్టును పరిరక్షించడంతో పాటు పునరుద్ధరణ విషయంలో ఎటువంటి రాజీ ఉండబోదని ఆయన స్పష్టం చేశారు. జాతీయ ఆనకట్ట భద్రతా సంస్థతో పాటు, రాష్ట్ర అధికారుల నుంచి భద్రతా పరిస్థితిపై హెచ్చరికలు వచ్చినట్టు ఆయన పేర్కొన్నారు. ప్రమాదాలను నివారించేందుకు తక్షణ సాంకేతిక జోక్యాలు, నీటిమట్టం దిగువన అండర్‌వాటర్ పరిశీలనలు, మరమ్మత్తు పనులను వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. సంగారెడ్డి జిల్లాలో ఉన్న సింగూర్ డ్యామ్ పై 2025 మధ్యకాలం నుండే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన తెలిపారు. ఆ సమయంలో నిర్వహించిన అంచనాల్లో ఎంబాంక్మెంట్‌లో చీలికలు, స్లోప్ ఎరోషన్, రివెట్‌మెంట్ నష్టం, ప్లంజ్ పూల్ సమస్యలు వెలుగులోకి వచ్చాయన్నారు. ఇవి దిగువ ప్రాంతాల్లో వరద ముప్పుకు దారితీసే అవకాశాలపై ఆందోళనలు రేకెత్తించాయన్నారు. 29.91 టీఎంసీల స్థూల సామర్థ్యం గల ఈ రిజర్వాయర్ ప్రతీ సంవత్సరం హైదరాబాద్‌కు 6,7 టీఎంసీల నీటిని సరఫరా చేస్తోందని ఆయన తెలిపారు.

# పెద్దలు 'వేం' చేశారు

(మొదటి పేజీ తరువాయి)

న్యూఢిల్లీ: కాంగ్రెస్ పార్టీలో రాజ్యసభ అభ్యర్థుల ఎంపికపై గత కొద్దిరోజులుగా నెలకొన్న తీవ్ర ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడింది. ఎన్నో మల్లగుల్లాలు, సుదీర్ఘ చర్చల అనంతరం కాంగ్రెస్ అధిష్టానం తెలంగాణ నుంచి బరిలో నిలిచే ఇద్దరు రాజ్యసభ అభ్యర్థులను ఖరారు చేసింది. పార్టీ సీనియర్ నేత, ప్రముఖ న్యాయవాది అభిక్ మను సింఘ్వీతోపాటు, రాష్ట్రానికి చెందిన సీనియర్ నేత వేం నరేందర్‌రెడ్డికి అవకాశం ఇచ్చింది. అభ్యర్థుల ఎంపిక వ్యవహారం కొలిక్కిరాగానే, కాంగ్రెస్ అధిష్టానం పెద్దలు స్వయంగా వేం నరేందర్‌రెడ్డికి ఫోన్ చేసి ఈ విషయాన్ని తెలియజేయడంతోపాటు అభినందనలు తెలిపారు. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఖరారైన అభ్యర్థులు గురువారం తమ నామినేషన్లను దాఖలు చేస్తారు.

**ఆ మూడు పేర్ల చుట్టే తిరిగిన చర్చ**

అభ్యర్థుల ఖరారుకు ముందు ఢిల్లీ వేదికగా ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకున్నాయి. అభ్యర్థి ఎంపికకు సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా ఢిల్లీకి చేరుకున్నా, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తదితర కీలక నేతలు అందుబాటులో లేరు. దీంతో సీఎం వారితో జూమ్ యాప్ ద్వారా ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ వర్చువల్ మీటింగ్‌లో ప్రధానంగా మూడు పేర్ల చుట్టే సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. వేం నరేందర్‌రెడ్డి, దొమ్మాటి సాంబయ్య, వినయ్‌కుమార్ పేర్లను అధిష్టానం తీవ్రంగా పరిశీలించింది.

**నెగ్గిన రేవంత్ పట్టు !**

ఈ జూమ్ మీటింగ్‌లో అభ్యర్థి ఎంపిక విషయంలో కాంగ్రెస్ అధిష్టానానికి, రాష్ట్ర నాయకత్వానికి మధ్య చర్చ జరిగింది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే.. వినయ్‌కుమార్‌కు అవకాశం ఇస్తే బాగుంటుందనే వైఖరితో ఆయన వైపు మొగ్గు చూపినట్టు తెలిసింది. అయితే, సీఎం రేవంత్‌రెడ్డి మాత్రం తనకు అత్యంత సన్నిహితుడైన వేం నరేందర్‌రెడ్డికి ఈసారి ఎలాగైనా అవకాశం ఇవ్వాల్సిందేనని గట్టిగా పట్టుబట్టారు. రాష్ట్ర రాజకీయ సమీకరణాలు, పార్టీలో ఆయన సీనియారిటీని ఈ సందర్భంగా సీఎం వివరించినట్టు సమాచారం. సుదీర్ఘ చర్చల అనంతరం సీఎం పట్టుదలకే అధిష్టానం గౌరవం ఇచ్చింది.

# ఇరాన్ నేతగాఖమేనీ కుమారుడు ముజ్తబా?

(మొదటి పేజీ తరువాయి)

ఇరాన్ తదుపరి నాయకత్వంపై సందిగ్ధం నెలకొంది. ఎవరు పగ్గాలు అందుకుంటారన్న చర్చలో ఖమేనీ కుమారుడే ముందువరసలో ఉన్నట్లు సమాచరం. ఇప్పుడా పాలనా పగ్గాలను ఖమేనీ కుమారుడు ముజ్తబా హొస్సేనీ ఖమేనీకి అప్పగించినట్లు వార్తలు వెలువడుతున్నాయి. గతంలో ప్రభుత్వ పదవిని నిర్వహించిన అనుభవమేదీ లేని ముజ్తబా.. త్వరలోనే సుప్రీంలీడర్ గా బాధ్యతలు చేపట్టనున్నట్లు సమాచారం. ఆయతుల్లా అలీ ఖమేనీ రెండో కుమారుడే ముజ్తబా. 1969లో ఇరాన్‌లోని మషాద్‌లో జన్మించారు. ముజ్తబా పదేళ్ల వయసులోనే ఇరాన్ రాజు మహమ్మద్ రెజా పహ్లవీకి వ్యతిరేకంగా 1979లో ఇస్లామిక్ విప్లవం జరిగింది. ఆ సమయంలో ఖమేనీ కుటుంబం రాజకీయంగా ఎదిగింది. ఆ తర్వాత వీరి కుటుంబం టెహ్రాన్‌లో స్థిరపడింది. కోమ్‌లోని సెమినరీస్‌లో మత విద్యను అభ్యసించిన ముజ్తబా కెరికల్ ర్యాంక్‌కు చేరుకున్నారు. కానీ, అత్యున్నత ర్యాంక్ అయిన ఆయతుల్లాను అందుకోలేకపోయారు. అయినా సుప్రీంలీడర్ కార్యాలయంలో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తిగా మారారు. 1980ల్లో జరిగిన ఇరాన్-ఇరాక్ యుద్ధంలో ముజ్తబా పాల్గొన్నాడు. ఆ అనుభవమే ఇరాన్ సైన్యానికి ఆయనను దగ్గర చేసింది. ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కోర్ (ఐఆర్‌జీసీ)తో ఆయనకు బలమైన సంబంధాలు ఉన్నాయి. ముజ్తబాకు సుప్రీం పదవి దక్కడానికి ఇదీ ఓ కారణమై ఉండొచ్చని రాజకీయ విశ్లేషకులు చెబుతుంటారు. సాధారణంగా సుప్రీంలీడర్ నియామకాన్ని చేపట్టేందుకు 88 మంది షియా మత పెద్దలతో కూడిన కమిటీ (అసెంబ్లీ ఆఫ్ ఎక్స్‌పర్ట్స్) ఉంటుంది.

# ఇజ్రాయిల్ దాడులకు దీటుగా ఇరాన్ బాంబులు

సైనిక స్థావరాలపై డజన్ల కొద్దీ బాలిస్టిక్ క్షిపణులు, డ్రోన్లతో ఇరాక్ దాడులు కొనసాగిస్తోంది. ఇరాన్ క్షిపణులు సౌదీలోని ఎంబసీని, దుబాయ్‌లోని యూఎస్ కాన్సలేట్‌ను ఢీకొట్టాయి. ఖతార్‌లోని అల్ ఉదేద్ ఎయిర్‌బేస్‌పై కూడా ఇరాన్ క్షిపణి దాడి జరిగింది. కెర్మాన్ సిటీ శివార్లలో ఇజ్రాయెల్‌కు చెందిన హెర్మేస్ డ్రోన్‌ను కూల్చేసినట్టు కెర్మాన్ ప్రావిన్స్‌లోని ఐఆర్‌జీసీ ప్రాంతీయ విభాగం తెలిపింది. గత 24 గంటల్లో మూడు హెర్మేస్ డ్రోన్‌లను కూల్చేసినట్టు ప్రకటించింది. మధ్యప్రాచ్యంలోని ఇరాక్ 'ఎర్బిల్ బేస్', కువైట్‌లోని అలీ అల్ సలేమ్ ఎయిర్‌బేస్, అరిఫ్‌జాన్ ఎయిర్ బేస్ సహా అమెరికా సైనిక స్థావరాలపై ఇంతవరకూ 230 డ్రోన్లు పేల్చినట్టు తెలిపింది. ఇజ్రాయెల్ గత శనివారంనాడు టెహ్రాన్‌పై దాడులు ప్రారంభించినప్పటి ఇంతవరకూ ఇరాన్‌లో 800 మంది వరకూ ప్రాణాలు కోల్పోయినట్టు అధికారులు చెబుతున్నారు. కాగా, ఐదు రోజుల్లో ఇరాన్‌లోని 1,700 లక్ష్యాలపై దాడులు చేసినట్టు యునైటెడ్ స్టేట్స్ సెంట్రల్ కమాండ్ తెలిపింది. వీటిలో నావికాదళ నౌకలు, సబ్‌మెరీన్లు, యాంటీ షిప్ క్షిపణి వ్యవస్థలు, కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లు కూడా ఉన్నాయని వెల్లడించింది.

# జైలు నుంచి విడుదలయిన బాల్క సుమన్

జిల్లా సెషన్స్ కోర్టు సోమవారం బెయిల్ మంజూరు చేయడంతో ఆయన బయటకొచ్చారు. బాల్క సుమన్‌తో పాటు రాజారెడ్డి, అనిల్, లక్ష్మీకాంత్ బెయిల్‌పై విడుదలయ్యారు. ఈ సందర్భంగా బాల్క సుమన్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నిక సందర్భంగా క్యాతనపల్లి మున్సిపల్ ఆఫీసుకు వెళ్తుండగా పోలీసులు అడ్డుకున్నారని తెలిపారు. మంత్రి వివేక్ వెంకటస్వామి కాన్వాయ్‌ను ఎలా పంపించారని అడిగితే పోలీసులు తమపై లాఠీ చార్జి చేశారని పేర్కొన్నారు. వాళ్లు దాడి చేస్తే.. మాపైనే రివర్స్‌లో కేసు పెట్టారని మండిపడ్డారు. ఈ ఘటనలో 22 మందిపై అక్రమ కేసులు పెట్టారని చెప్పారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో కేవలం 7 స్థానాల్లో మాత్రమే గెలిచిన కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ పీఠం ఎలా వస్తుందని మండిపడ్డారు. ప్రజా తీర్పును మంత్రి వివేక్ గౌరవించడం లేదని విమర్శించారు. జిల్లాలోని కలెక్టర్ నుంచి తహశీల్దార్ వరకు ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఉద్యోగుల్లా కాకుండా విశాఖ ఇండస్ట్రీస్ ఉద్యోగులుగా పనిచేస్తున్నారని ఎద్దేవా చేశారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో వికృత క్రీడ ప్రారంభించారని బాల్క సుమన్ అన్నారు. జైలు లోపల కూడా తమను ఇబ్బంది పెట్టారని వెల్లడించారు. నిన్న హోలీ, ఇవాళ నా కొడుకు పుట్టిన రోజు.. ఈ టైమ్‌లో నన్ను ఇంట్లో లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.




# డిఎంకెతో కుదిరిన సీట్ల పంపకం

## కాంగ్రెస్‌కు 28 అసెంబ్లీ..ఒక రాజ్యసభ సీటు

**చెన్నై, (క్రైమ్ మిర్రర్):** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో చిరకాల భాగస్వామ్య పక్షమైన డీఎంకేతో కాంగ్రెస్ మరోసారి కలిసి పోటీ చేయడం ఖాయమైంది. సీట్ల పంపకాల్లో భాగంగా కాంగ్రెస్‌కు 28 అసెంబ్లీ సీట్లతో పాటు ఒక రాజ్యసభ సీటును డీఎంకే ఆఫర్ చేసింది. ఇందుకు కాంగ్రెస్ సుముఖత వ్యక్తం చేసినట్టు పార్టీ వర్గాల సమాచారం. సీట్ల పంపకాల అంశంపై డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్‌తో కూడా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఫోనులో మాట్లాడినట్టు చెబుతున్నారు. తమిళనాడులో 234 అసెంబ్లీ స్థానాలు ఉండగా, డీఎంకేతో కూటిమిలో భాగంగా 30 సీట్లకు తగ్గేది లేదని కాంగ్రెస్ పట్టుబడుతూ వచ్చింది. దీంతో సీట్ల పంపకాలపై పరిష్కారానికి డీఎంకేతో సంప్రదింపులు జరిపే బాధ్యతను కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరానికి పార్టీ అధిష్ఠానం అప్పగించింది. కాగా, తమిళనాడు ఎన్నికల్లో అరవింద్ కేజ్రీవల్ సారథ్యంలోని ఆమ్ ఆద్మీ పార్టీ తొలిసారి ఎన్నికల బరిలోకి దిగనుంది. డీఎంకేతో కలిసి పోటీ చేసేందుకు ఆప్ నిర్ణయం తీసుకుంది. సీట్ల పంపకాలపై ఆ పార్టీతో చర్చలు జరుపుతోంది. దీనిపై తమిళనాడు ఆప్ కన్వీనర్ ఎస్ఏఎన్ వశీగరణ్ మీడియాతో మాట్లాడుతూ, డీఎంకే సమన్వయ కమిటీని కలిసామని, కొన్ని సీట్లు అడిగామని చెప్పారు. బీజేపీని అడ్డుకోవడానికి బలమైన కూటమి అవసరమన్నారు. గత పర్యాయం పార్లమెంటు ఎన్నికల్లో బలమైన విపక్ష కూటమి ఏర్పడిందని, అందులో ఆప్ కూడా ఉందని గుర్తుచేశారు. తమిళనాడులో డీఎంకేతో పొత్తుతో ముందుకు వెళ్లాలనుంటున్నామనీ, కేజ్రీవాల్ సైతం ఎంకే స్టాలిన్‌తో మాట్లాడతారని, కచ్చితంగా తమ పార్టీకి గణనీయమైన సీట్లు దక్కుతాయని ఆశిస్తున్నామని చెప్పారు. దక్షిణాదిన ఆప్ భారీ ఓపినింగ్స్ రాబట్టుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



# విరోష్ జోడీ పెళ్లి రిసెప్షన్

## హాజరైన సినీ, రాజకీయ ప్రముఖులు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** విజయ్ దేవరకొండ- రష్మిక వెడ్డింగ్ రిసెప్షన్ బుధవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. సంప్రదాయ దుస్తుల్లో విరోష్ జోడీ మెరిసింది. చేతిలో చెయ్యి వేసుకుని హాజరైన ఇచ్చిన ఈ జంట.. తొలుత అతిథులను పలకరించి, తర్వాత సెలబ్రేషన్స్‌లో పాల్గొంది. ఓ హోటల్‌లో ఏర్పాటైన ఈ వేడుకకు సినీ, రాజకీయ తదితర రంగాల ప్రముఖులు హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సతీమణి గీత, మాజీ మంత్రులు హరీశ్‌రావు, మల్లారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, టాలీవుడ్ నుంచి చిరంజీవి, వెంకటేశ్, అక్కినేని నాగార్జున దంపతులు, నాగచైతన్య, రామ్‌చరణ్ దంపతులు, నాని కుటుంబం, నవీన్ పొలిశెట్టి, దర్శకుడు సుకుమార్ ఫ్యామిలీ, నిర్మాత దిల్‌రాజు ఫ్యామిలీ, నమ్రతా శిరోద్కర్, ఆమె కుమార్తె సితార, రాధిక-శరత్‌కుమార్ దంపతులు, హాజరయ్యారు. విజయ్- రష్మిక వివాహం ఫిబ్రవరి 26న ఉదయ్‌పూర్‌లో జరిగిన సంగతి తెలిసిందే.తరవాత వారి సొంతూరులో సత్యానారయాణ వ్రతం నిర్వహించారు. తరవాత అభిమానులకు పార్టీ కూడా ఇచ్చారు.

# 99 రోజుల పాటు 'ప్రజా పాలన..ప్రగతి ప్రణాళిక'

## కార్యక్రమం విజయవంతంపై సి.ఎస్ టెలీ కాన్ఫరెన్స్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** మార్చి 6 నుంచి ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సమన్వయంతో కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావుజిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో బుధవారం సాయంత్రం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ స్పెషల్ సి.ఎస్. సంజయ్ కుమార్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా, మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి టి .కె. శ్రీదేవి, ప్రణాళిక శాఖ ప్రత్యేక కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ తదితరులు ఈ టెలీ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీ.ఎస్ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు ప్రజా పాలన..ప్రగతి ప్రణాళిక అయిదు దశల్లో కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టే ఈ కార్యక్రమ నిర్వహణపై ఉమ్మడి జిల్లా కేంద్రంలో జిల్లా ఇన్చార్జి మంత్రితో సన్నాహక సమావేశం ఏర్పాటు చేసి, ఈ సమావేశానికి జిల్లాలోని ప్రముఖ ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని తెలిపారు. ఈనెల 12 వ తేదీన ఆయా జిల్లాల్లో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్లు, మేయర్లు, వార్డు కౌన్సిలర్లు, కార్పొరేటర్లు , సర్పంచులకు అవగాహనా సదస్సులు నిర్వహించాలని అన్నారు. ఇందుకుగాను పంచాయితీ రాజ్, మున్సిపల్ శాఖలు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తాయని అన్నారు. ఈ 99 రోజుల ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గ్రామ, మండల, నియోజక వర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిర్వహించడం జరుగుతుందని మరోసారి తెలిపారు. దీనికి సంబంధించి ఎప్పటికప్పుడు తగు మార్గ దర్శకాలను జారీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

# మియాపూర్‌లో డ్రగ్స్ కలకలం

## ముగ్గురు టెక్కీలను అరెస్ట్ చేసిన పోలీసులు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** మియాపూర్‌లో మరోసారి డ్రగ్స్ కలకలం రేపింది. డ్రగ్స్ విక్రయిస్తున్న ముగ్గురు సాఫ్ట్‌వేర్ యువకులను మియాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకుని డ్రగ్స్ విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. పక్కా సమాచారంతో దాడులు నిర్వహించగా.. ముగ్గురు సాఫ్ట్‌వేర్ యువకులను పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో డ్రగ్ పెడ్లర్ హనుమంతుతో పాటు డ్రగ్స్ వినియోగిస్తున్న మహేష్, ఆదర్శ్‌లను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి సుమారు 12.6 గ్రాముల ఎమ్‌డీఎమ్ఏ డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ డ్రగ్ మార్కెట్ విలువ దాదాపు 1.5 లక్షల రూపాయలుగా అంచనా. దర్యాప్తులో ఈ ముఠా నైజీరియన్‌ల నుంచి డ్రగ్స్ కొనుగోలు చేసి.. బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు తరలించి సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు విక్రయిస్తున్నట్లు తేలింది. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# అంతర్జాతీయ మహిళ దినోత్సవం కానుక

**6 లక్షల మంది మహిళల హెల్త్ ప్రొఫైల్ తయారీ**

**ఈ నెల 8 నుంచి స్క్రీనింగ్ ప్రారంభం**

**టీ డయాగ్నస్టిక్స్ ద్వారా ఒక్కొక్కరికీ 30 రకాల పరీక్షలు**

**4 దశల్లో ఆరోగ్యశాఖ కార్యక్రమాలు**

**ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలపై మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్ష**



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** రాష్ట్రవ్యాప్తంగా స్వయం సహాక సంఘాల మహిళల హెల్త్ ప్రొఫైల్ రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కార్యక్రమాన్ని ఈ నెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు ప్రారంభించాలని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులకు సూచించారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆరోగ్యశాఖ నిర్వహించాల్సిన కార్యక్రమాలపై సెక్రటేరియట్‌లో మంత్రి దామోదర్ రాజనర్సింహ బుధవారం సమీక్ష చేశారు. ఈ సమావేశంలో ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ సంగీత సత్యనారాయణ, ఆరోగ్యశ్రీ సీఈవో ఉదయ్ కుమార్, డ్రగ్ కంట్రోల్ అథారిటీ డైరెక్టర్ జనరల్ షానవాజ్ ఖాసీం, డీఎంఈ నరేంద్ర కుమార్, టీవీవీపీ కమిషనర్ అజయ్‌కుమార్, డీహెచ్ రవిందర్ నాయక్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ నెల 6 నుంచి జూన్ 12 వరకూ 99 రోజులపాటు చేపట్టనున్న కార్యక్రమాలపై ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులకు మంత్రి దిశానిర్దేశర చేశారు. హాస్పిటళ్లలో రోజువారీ వైద్య సేవలకు ఆటంకం కలగకుండా 99 డేస్ యాక్షన్ ఎ÷-లాన్ ఉండాలని సూచించారు. అధికారులు రూపొందించిన ప్రణాళికను స్వల్ప మార్పులతో మంత్రి ఆమోదించారు. మొత్తం 4 దశల్లో కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. తొలి దశలో మార్చి 6 నుంచి 31వ తేదీ వరకు 26 రోజుల పాటు మాతా శిశు సంరక్షణ, కౌమార దశ బాలికలు, వృద్ధుల ఆరోగ్య సేవలపై దృష్టి కేంద్రీకరించనున్నారు. హాస్పిటళ్లలో పారిశుద్ధ్య నిర్వహణ, పెండింగ్ ÷క్లై పరిష్కారం, ఆస్తుల వెరిఫికేషన్ వంటి పరిపాలనా పరమైన అంశాలను చక్కదిద్దడంతో పాటు.. క్షేత్రస్థాయిలో రక్తహీనత నివారణ, పాఠశాలలు, అంగన్‌వాడీల్లో పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సెల్ఫ్ హెల్ఫ్ గ్రూపు మహిళల హెల్త్ ప్రొ÷ల్ తయారీ ప్రోగ్రామ్‌ను ప్రారంభిస్తారు. తెలంగాణ డయాగ్నస్టిక్స్ సహకారంతో ఒక్కో మహిళకు మొత్తం 30 రకాల పరీక్షలు చేయనున్నారు. మార్చి 8 నుంచి మూడు దశల్లో సుమారు 46 లక్షల మంది మహిళలకు పరీక్షలు చేయనున్నారు. తొలి దశలో ప్రతి జిల్లా నుంచి 5 మండలాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, రెండో దశలో మరో 10 మండలాల్లో, చివరి దశలో మిగిలిన అన్ని మండలాల్లో స్క్రీనింగ్ చేపట్టనున్నారు. మొత్తం స్క్రీనింగ్‌ను 6 నెలల్లో పూర్తి చేయాలని మంత్రి సూచించారు.ప్రజాపాలన రెండో దశను ఏప్రిల్ 1 నుంచి 15వ తేదీ వరకు నిర్వహిస్తారు. ఈ 15 రోజుల్లో అసంక్రమిత వ్యాధులైన బీపీ, షుగర్, కేన్సర్ వంటి వాటిని గుర్తించేందుకు సబ్ సెంటర్ల పరిధిలో విస్తృతమైన స్క్రీనింగ్ క్యాంపులు ఏర్పాటు చేస్తారు. జిల్లా డే కేర్ కేన్సర్ సెంటర్లలో కీమోథెరపీ సేవలను మ్యాపింగ్ చేయడంతో పాటు, డయాలసిస్ రోగులకు వైరల్ ఇన్ఫెక్షన్ పరీక్షలు తప్పనిసరి చేయాలని మంత్రి ఆదేశించారు. ఇక ఏప్రిల్ 16 నుంచి మే 15 వరకు సాగే మూడో దశలో

# అన్ని ప్రాంతాల్లో మక్కల కోనుగోళ్లు

**పంటలు పండించినా కొనుగోళ్లు లేక రైతుల ఆందోళన.. మాజీమంత్రి హరీష్ రావు**

**సిద్దిపేట, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణలో అవసరమైన అన్ని ప్రాంతాల్లో మక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని మాజీ మంత్రి హరీష్‌రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల గురించి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల రైతన్నలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొంటూ ఆరుగాలం కష్టపడి పండించిన రైతులకు కాంగ్రెస్ పాలనలో కష్టాలు తప్పడం లేదని అన్నారు. షాపుల్లో ఇవ్వాల్సిన యూరియా యాపుల్లో ఇస్తామని ఆర్భాటంగా ప్రకటించిన రేవంత్ సర్కార్ విఫలమయ్యిందని అన్నారు. కోతల దశకు వచ్చినా పంట పెట్టుబడి సాయం ఇవ్వలేని దుస్థితికి చేరిందని పేర్కొన్నారు. కనీసం పండించిన పంటైనా అమ్ముకుందా మంటే కొనుగోలు కేంద్రాల ఏర్పాటులోనూ అదే నిర్లక్ష్యం, వైఫల్యం కొట్టొచ్చినట్లు కనబడుతుందని వెల్లడించారు. సిద్దిపేట జిల్లా, నంగునూరు మండలం, ఆరేపల్లి (అక్కెనపల్లి) గ్రామంలో సుమారు 350 ఎకరాల్లో మక్క సాగు చేస్తున్న రైతులు ప్రతి ఏటా నష్టపోతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. దీంతో రైతులు ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు అమ్మాల్సి వస్తోందని అన్నారు. అనేక జిల్లాల్లో కొనుగోలు కేంద్రాలు ఆలస్యంగా ప్రారంభమవడం, అసలు ఏర్పాటు చేయక పోవడం, చెల్లింపులు ఆలస్యం కావడం, రవాణా సదుపాయాల లేమి వంటి సమస్యలు రైతులను ఆర్థికంగా కుదేలు చేస్తున్నాయని హరీష్‌రావు పేర్కొన్నారు. కొనుగోలు

**ఎంబిబిఎస్ విద్యార్థులకు**

# ఎమ్మెల్యే ఫీజు చెల్లింపు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఉప్పల్ నియోజకవర్గపరిధిలోని ఎంబీబీఎస్ చదివే విద్యార్థులకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేయూత అందించారు. 16 మంది ఎంబీబీఎస్ విద్యార్థులకు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థికసాయం అందజేశారు. దీనికి సంబంధించిన చెక్కులను బుధవారం నాడు లక్ష్మారెడ్డి నివాసంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేతులమీదుగా చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డిని కేటీఆర్ అభినందించారు. చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంబీబీఎస్ చదివే విద్యార్థులకు చెక్కులు అందజేయడం నిజంగా అభినందనీయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలపై తేనెటీగల దాడి

## పదిమంది కూలీలకు గాయాలు

**రాజన్న సిరిసిల్ల, (క్రైమ్ మిర్రర్):** రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉపాధి హామీ కూలీలపై తేనె టీగలు దాడి చేశాయి. ఈ ఘటనలో కూలీలకు తీవ్రగాయాలయ్యాయి. వవరాల్లోకి వెళ్తే.. కోనరావుపేట మండలంలోని నిజామాబాద్‌లో బుధవారం ఉదయం ఉపాధి పనుల్లో భాగంగా సర్వాయి కాలువ మరమ్మతు పనులను చేపట్టారు. దాదాపు 10 మంది కూలీలు అక్కడ పనిచేస్తుండగా చెట్టుపై ఉన్న తేనె టీగలు వారిపై దాడి చేశారు. తేనె టీగలు మీదకు రావడంతో భయపడిపోయిన కూలీలు అక్కడి నుంచి పరుగులు తీశారు. అప్పటికే వారిని తేనెటీగలు విపరీతంగా కుట్టాయి. ఇది గమనించిన తోటీ కూలీలు.. గాయపడిన వారిని కోనరావుపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లారు. కానీ అక్కడ వైద్య సిబ్బంది అందుబాటులో లేరు. పైగా ప్రభుత్వ అంబులెన్స్ కూడా అందుబాటులో లేకపోవడం గమనార్హం. ఇక చేసేదేమీ లేక.. గాయపడిన వారిని ట్రాలీ ఆటోలో సిరిసిల్ల జిల్లా ఆస్పత్రికి తరలించారు. వారి వెంట సర్పంచ్ సింగం శ్రీహరి, ఉపసర్పంచ్ లంబ రాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్ వెళ్లారు. వారికి మెరుగైన వైద్యం అందిచేలా చూడాలని వైద్యులను కోరారు. కాగా, తేనేటీగల దాడిలో గాయపడిన వారికి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. వారిలో పులి పాలవ్వ అనే వృద్ధురాలి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

# పరకాల మా అడ్డా

## సురేఖ అక్కడి నుంచే పోటీ చేస్తారు: కొండా మురళి



**వరంగల్, (క్రైమ్ మిర్రర్):** పరకాల మా అడ్డా అని, వచ్చే ఎన్నికల్లో కొండా సురేక అక్కడి నుంచే పోటీ చేస్తారని మాజ ఎమ్మెల్సీ, తెలంగాణ మంత్రి కొండా సురేఖ భర్త మురళీ కీలక వ్యాఖ్యలు చేశారు. పరకాల తమ అడ్డా... వచ్చే ఎన్నికల్లో పరకాల నుంచే కొండా సురేఖ పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. బుధవారం గీసుగొండ మండలంలోని కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి జాతరలో కొండా మురళీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. తన బిడ్డా కొండా సుస్మిత ఎవరినైనా ఎదిరిస్తుందని చెప్పుకొచ్చారు. తనకన్నా కొండా సుస్మిత ధైర్యవంతురాలని తెలిపారు. కార్యకర్తలకు సమస్య వస్తే ఎవర్నీ వదలిపెట్టదని అన్నారు. ఎంతటివారినైనా ధైర్యంగా ఎదుర్కొంటుందని కొండా మురళీ పేర్కొన్నారు.




## ఆలయ సంప్రోక్షణ తర్వాత శ్రీ యల్లమ్మ అమ్మవారి దర్శనం!

**నల్లగొండ, క్రైమ్ మిర్రర్:** చంద్రగ్రహనం కారణంగా మూతపడిన నల్లగొండ జిల్లా కనగల్లు మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం దర్వేశిపురం శ్రీ రేణుకా యల్లమ్మతల్లి అమ్మావారి ఆలయం బధవారం ఉదయం మళ్లీ ఓపెన్ అయ్యింది. కేతు గ్రస్థ చంద్రగ్రహణం కారణంగా మంగళవారం నాడు ఉదయం 8 గంటలకు ఆలయం మూసివేయగా, చంద్రగ్రహనం పూర్తి అయిన తరువాత ఈరోజు ప్రాతః కాలంలో ఆలయ ముఖ్య అర్చకులు నాగోజు మల్లాచారీ అర్చకత్వంలో శ్రీ రేణుకా యల్లమ్మ అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం చేసి శ్రీ అమ్మవారి కి మహా మంగళ నీరజనం ఇచ్చి భక్తులకి దర్శనం కలిపించారు. భక్తులకు తీర్థ ప్రసాదం అందజేత రేణుకా యల్లమ్మ తల్లిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శనం చేసుకున్నారు. దర్శనం అంతరం భక్తులందరికీ ఆలయ అర్చకులు అమ్మవారి ఆశీస్సులు అందచేసి తీర్ధ, ప్రసాదం అందించారు. ఈ పూజ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి అంబటి నాగిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ జినుకుంట్ల చంద్రయ్య, పలువురు భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.





## చిన్న పెద్ద తేడా లేకుండా జరుపుకునే పండుగ హోలీ

### నీలం మధు ముదిరాజ్


పటాన్ చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఫిబ్రవరి 04: చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ సంతోషంగా రంగులు చల్లుకుంటూ జరుపుకునే పండుగ హోలీ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ పేర్కొన్నారు. బుధవారం హోలీ పండుగ సందర్భంగా ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్‌లో ఉన్న తన క్యాంపు కార్యాలయంలో కార్యకర్తలు, స్థానిక ప్రజలతో కలిసి ఆయన ఉత్సాహంగా హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. పరస్పరం రంగులు చల్లుకుంటూ ఆహ్లాదకర వాతావరణంలో పండుగను జరుపుకున్నారు.ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ, హోలీ పండుగ వెనుక ఉన్న పౌరాణిక ప్రాధాన్యతను వివరించారు. శివుని తపస్సును భంగపరిచినందుకు కామదేవుడిని శివుడు తన త్రినేత్రంతో బూడిద చేసిన కథను, అనంతరం కామదేవుని భార్య రతి ప్రార్థనతో శివుడు ఆయనను తిరిగి బ్రతికించిన సంఘటనను గుర్తుచేసుకుంటూ దేశవ్యాప్తంగా హోలీ పండుగను జరుపుకుంటారని తెలిపారు.హోలీ పండుగ సామరస్యానికి, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందని, సమాజంలో ప్రేమాభిమానాలు పెంపొందించే వేడుకగా భావించాలని ఆయన సూచించారు. ప్రజలు సహజసిద్ధమైన రంగులతో సురక్షితంగా పండుగను జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బ్రతికుండగానే ప్రాణం తీసేటట్టు వ్యవహరిస్తున్న ప్రభుత్వం

### బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్.. బిజెపి పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి04:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోని యాదగిరిపల్లి మరియు బీసీ కాలనీలో ఉన్నటువంటి నిషేధిత జాబితాలో ఉన్న ఇండ్ల బాధితులను కలిసిన బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ మరియు పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల కడుపు కొట్టడానికే ఈ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. ఎందుకంటే మున్సిపాలిటీలోని ఇందిరా కాలనీ,బీసీ కాలనీ, యాదగిరిపల్లి ఈ మూడు ప్రాంతాల్లో సుమారు 762 ఇండ్లను నిషేధిత జాబితాలోకి చేర్చింది దీనివలన ఆ యొక్క ఇల్లును అమ్మడం గాని ,కొనడం గాని ,లోన్ తీసుకోవడం గాని జరగదు.దీనివలన ఆపద వచ్చిన కష్టం వచ్చిన కూడా ఆ యొక్క ఇల్లుని యజమాని అమ్ముకోవాడానికి వీలు లేదు. ఇది ప్రభుత్వం చేస్తున్నటువంటి దుర్మార్గం అయినటువంటి చర్య దీని ద్వారా సుమారు 762 కుటుంబాలు రోడ్డు మీద పడతాయి.ఆ కట్టిన ఇల్లు కూడా విలువ లేకుండా పోతుంది. మున్సిపల్ టాక్స్ ను ముక్కు పిండి వసూలు చేస్తున్నప్పుడు ప్రభుత్వం ఈవిధంగా వ్యవహరించడం నిజంగా సిగ్గుచేటు.పేదల భూములను ఇండ్లను లాక్కోడానికే ఈ ప్రభుత్వం ఏర్పడిందా అని ప్రశ్నించారు.ఇప్పటికే రియల్ ఎస్టేట్ లేక కొన్ని లక్షల మంది ప్రజలు వ్యాపారస్తులు రోడ్డు మీద పడ్డారు.ఇలాంటి చర్యల ద్వారా బతికి ఉండగానే ప్రాణం తీసేటట్టు ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుంది.కావున తక్షణం స్థానిక ఎమ్మెల్యే మరియు అధికారి యంత్రాంగం వీటన్నిటిని రెగ్యులర్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొనడం జరిగింది.లేనిపక్షంలో అందరు బాధితులతోటి భారీ నిరసన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.



## మురుగు కాలువపై గ్రామంలో కలకలం

- జీవనాడి చెరువుకే కాలుష్య ముప్పు
- వ్యవసాయం, పశువులకు నీటి సంక్షోభం
- దోమల పెరుగుదలతో ఆరోగ్య భయం
- పర్యావరణ చట్టాల ఉల్లంఘనపై ఆరోపణలు
- అధికారుల తక్షణ జోక్యం కోరుతున్న గ్రామస్థులు
- నీటి నాణ్యత పరీక్షలపై డిమాండ్
- శాశ్వత పరిష్కారం లేకపోతే ఆందోళన హెచ్చరిక




నర్సాపూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 04: గ్రామ శివారులో ఉన్న ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్ వెనుక భాగంలో కాలువ తవ్వి మురుగు నీటిని నేరుగా గ్రామ పెద్ద చెరువులోకి విడుదల చేస్తున్నారనే ఆరోపణలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ ఘటన గ్రామ ప్రజల్లో ఆగ్రహం, ఆందోళనలకు కారణమైంది. రామచంద్రపురం గ్రామానికి చెందిన పెద్ద చెరువు కేవలం నీటి నిల్వ స్థలం మాత్రమే కాదు అది గ్రామ ఆర్థిక వ్యవస్థకు, జీవన విధానానికి ఆధారం. వ్యవసాయానికి సాగునీరు, పశువులకు తాగునీరు, భూగర్భ జలాల పునఃనిర్మాణం అన్నీ ఈ చెరువుపైనే ఆధారపడి ఉన్నాయి. అలాంటి కీలక వనరులో శుద్ధి చేయని మురుగు నీరు కలవడం వల్ల నీటి నాణ్యత పూర్తిగా దెబ్బతినే ప్రమాదం, దుర్వాసన వ్యాపించి నివాస ప్రాంతాల్లో అసహనం, దోమల పెరుగుదలతో మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల ముప్పు భూగర్భ జలాలు కూడా కలుషితమయ్యే ప్రమాదం స్థానికులు చెబుతున్నట్లుగా, గత కొన్ని రోజులుగా చెరువు నీటి రంగు మారడం, దుర్వాసన రావడం గమనించామని అంటున్నారు. చట్టపరమైన ఉల్లంఘనలపై ప్రశ్నలు పర్యావరణ పరిరక్షణ చట్టాలు, కాలుష్య నియంత్రణ నిబంధనల ప్రకారం మురుగు నీటిని శుద్ధి చేయకుండా సహజ జలవనరుల్లోకి వదలడం నేరంగా పరిగణించబడుతుంది. గ్రామస్థుల ఆరోపణల ప్రకారం, సంబంధిత సంస్థలు తగిన శుద్ధి ప్రక్రియలు పాటించకుండానే కాలువ ద్వారా చెరువులోకి మురుగు నీటిని మళ్లిస్తున్నట్లు తెలుస్తోంది. ఇది నిజమైతే, పర్యావరణ పరిరక్షణ చట్టాల ఉల్లంఘన మాత్రమే కాకుండా ప్రజారోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే చర్యగా భావించాల్సి ఉంటుంది. గ్రామ ప్రజలు ఇప్పటికే సంబంధిత శాఖలకు ఫిర్యాదు చేసినప్పటికీ, ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు కనిపించలేదని ఆరోపిస్తున్నారు. “సమస్య తీవ్రత పెరగకముందే అధికారులు స్పందించాలి” అని గ్రామ పెద్దలు డిమాండ్ చేస్తున్నారు. చెరువు నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించాలి మురుగు విడుదలను తక్షణం నిలిపివేయాలి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి ప్రజారోగ్యంపై దీర్ఘకాల ప్రభావం

నిపుణుల అభిప్రాయం ప్రకారం, మురుగు నీరు చెరువులో కలిసితే కేవలం ప్రస్తుత కాలుష్యం మాత్రమే కాదు, భవిష్యత్తులో కూడా నీటి ద్వారా వ్యాపించే వ్యాధుల ముప్పు పెరుగుతుంది. చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు ఎక్కువగా ప్రభావితమయ్యే అవకాశముంది. గ్రామస్థుల స్పష్టమైన హెచ్చరిక “చెరువు మా గ్రామానికి జీవనాడి. దాని స్వచ్ఛతను కాపాడటం మా హక్కు, మా బాధ్యత” అని గ్రామ యువత స్పష్టం చేస్తున్నారు. సమస్యకు శాశ్వత పరిష్కారం దొరకకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపట్టే ఆలోచనలో ఉన్నామని గ్రామస్థులు హెచ్చరిస్తున్నారు. రామచంద్రపురం చెరువు కలుషితం విషయం కేవలం ఒక గ్రామ సమస్య కాదు, ఇది పర్యావరణ పరిరక్షణ, ప్రజారోగ్య భద్రతకు సంబంధించిన కీలక అంశం. సంబంధిత అధికారులు వెంటనే జోక్యం చేసుకుని నిజానిజాలు వెలికితీసి కఠిన చర్యలు తీసుకుంటారా? లేక గ్రామస్థుల ఆందోళనలే మరింత తీవ్ర రూపం దాల్చుతాయా? అనేది వేచి చూడాల్సి ఉంది.

## ఆపద సమయంలో ఆదుకున్నవారే నిజమైన స్నేహితులు

### వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం అందించిన చిన్ననాటి స్నేహితులు

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: ఆపదలో ఉన్నవారికి ఆదుకున్న వారు నిజమైన స్నేహితులని పెద్దల యొక్క నానుడి అదే జరిగింది. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రానికి చెందిన శివ్వని బాబు గత కొన్ని రోజుల క్రిందట ప్రమాదవశాత్తు పెరాల్సిస్తో బాధపడుతూ హైదరాబాదు పట్టణంలోని మేడికవర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆ విషయం తెలుసుకున్న చిన్ననాటి స్నేహితులు పదవ తరగతి వరకు కలిసి చదువుకున్న క్లాస్ మెంట్లు బుధవారం హైదరాబాదులో బాబు చికిత్స పొందుతున్న మెడికవర్ హాస్పిటల్ కి వెళ్లి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని బాబు భార్యకు కుమారునికి అందించారు. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న బాబు తొందర కోలుకోవాలని వారు దేవుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కుల్కచర్ల మండలం రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు కే బి రాజు, కుల్కచర్ల మాజీ ఎంపీటీసీ గౌడ సంఘం మండల అధ్యక్షులు మాలే కృష్ణయ్య గౌడ్, మాజీ ఆర్మీ సైనికులు గోపాల్ రెడ్డి, ఇప్పాయిపల్లి మాజీ ఎంపిటిసి బిఆర్ఎస్ యువ నాయకులు గుండుమల్ల ఆనంద్ కుమార్, ఘనపూర్ సత్యం తదితరులు పాల్గొన్నారు.





## ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ.. పైశాచిక ఆనందం పొందుతున్నారు: బాల్క సుమన్

- మెజారిటీ ఉన్నా చైర్మన్ ఎన్నికను అడ్డుకోవడం దుర్మార్గం
- జైలులో చిత్రహింసలకు గురిచేశారు.. కనీసం మంచినీళ్లు, దుప్పటి కూడా ఇవ్వలేదు
- అధికారులంతా 'విశాఖ ఇండస్ట్రీస్' జీతగాళ్లలా మారారు: మాజీ ఎమ్మెల్యే నిప్పులు




**రామకృష్ణాపూర్ మార్చి 4 (క్రైమ్ మిర్రర్):** క్యాతనపల్లి మున్సిపాలిటీలో ప్రజలు ఇచ్చిన స్పష్టమైన తీర్పును కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కుతోందని, అధికార బలంతో ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు బనాయిస్తూ పైశాచిక ఆనందం పొందుతోందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.16 రోజుల జైలు జీవితం గడిపిన ఆయన, బుధవారం ఆదిలాబాద్ జైలు నుండి విడుదలైన అనంతరం క్యాతనపల్లిలోని తన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో మొత్తం 22 వార్డులకు గాను బీఆర్ఎస్--సీపీఐ కూటమి 14 వార్డులను గెలుచుకుని స్పష్టమైన మెజారిటీ సాధించిన విషయాన్ని సుమన్ గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ కేవలం 7 వార్డులకే పరిమితమైనప్పటికీ, అధికారాన్ని అడ్డం పెట్టుకుని చైర్మన్ ఎన్నికను అడ్డుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధమని ధ్వజమెత్తారు. “చెన్నూరులో కాంగ్రెస్ గెలిచినప్పుడు మేము హుందాగా అంగీకరించాం. మరి క్యాతనపల్లిలో మంత్రి వివేక్ ప్రజా తీర్పును ఎందుకు అంగీకరించడం లేదు?” అని నిలదీశారు. చైర్మన్ ఎన్నిక వేళ మంత్రి వివేక్, ఎంపీ వంశీకృష్ణ అరాచకాలకు పాల్పడ్డారని, ఘర్షణలకు కాంగ్రెస్ నేతలే కారణమని ఆరోపించారు.తనను జైలులో ఉంచి అమానవీయంగా వేధించారని సుమన్ ఆవేదన వ్యక్తం చేశారు. “నన్ను దోమలు ఎక్కువగా ఉన్న గదిలో బంధించారు. కనీసం మంచినీరు, సరైన భోజనం కూడా ఇవ్వలేదు. అనారోగ్యంతో ఉన్నా వైద్య సహాయం అందించకుండా వేధించారు. చివరికి కప్పుకోవడానికి దుప్పటి కోసం కూడా మా న్యాయవాది మూడు రోజులు పోరాడాల్సి వచ్చింది” అని పేర్కొన్నారు. తన చిన్న కుమారుడి పుట్టినరోజు నాడు కూడా తాను జైలులోనే ఉండాలనే కుట్రతో బెయిల్ రాకుండా అడ్డుకున్నారని ఆరోపించారు.జిల్లా కలెక్టర్ నుంచి కింది స్థాయి అధికారుల వరకు అందరూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లా పనిచేస్తున్నారని సుమన్ దుయ్యబట్టారు. అధికారులంతా 'విశాఖ ఇండస్ట్రీస్' ఉద్యోగుల మాదిరిగా వ్యవహరిస్తున్నారని వ్యంగ్యంగా విమర్శించారు. తాను జైలులో ఉన్న సమయంలో సెర్చ్ వారెంట్ లేకుండా తన ఇంట్లో సోదాలు చేయడం ఏ చట్టంలో ఉందని ప్రశ్నించారు. ఘర్షణతో సంబంధం లేని నేతలను, ఎమ్మెల్యే కోవా లక్ష్మిని కూడా కేసుల్లో ఇరికించడం దారుణమన్నారు.

మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో మహిళా కౌన్సిలర్ల పట్ల కాంగ్రెస్ నేతలు అసభ్యంగా ప్రవర్తించారని, ఆనాటి సీసీ కెమెరా ఫుటేజీని తక్షణమే బయటపెట్టాలని సుమన్ డిమాండ్ చేశారు. ఎన్ని ప్రలోభాలు పెట్టినా, కోట్లాది రూపాయల ఆఫర్లు ఇచ్చినా తమ 14 మంది కౌన్సిలర్లు ఏకతాటిపై ఉన్నారని స్పష్టం చేశారు. ఏ రోజు ఎన్నిక నిర్వహించినా క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్ పీఠం బీఆర్ఎస్‌కే, వైస్ చైర్మన్ పీఠం సీపీఐకే దక్కుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి వివేక్ ప్రజా తీర్పును గౌరవించాలని హితవు పలికారు. ఈ సమావేశంలో మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపల్లి దివాకర్ రావు, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, సిపిఐ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీ నుండి మాదిగలకు రాజ్యసభ స్థానం కేటాయించాలని డిమాండ్

### ఎంఎస్పి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్ర స్వామి మాదిగ

### తెలంగాణ లో మాదిగల జనాభా శాతం ఎక్కువ అందుకే రాజ్యసభ సీటు కేటాయించాలని కోరుతున్నాం

### ఎమ్మార్పియస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ మాదిగ

క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 04: యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మరియు ఎమ్మార్పియస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగలు మాట్లాడుతూ కాంగ్రెస్ నుండి మాదిగలకు ఒక రాజ్యసభ స్థానాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. అందుకు రేవంత్ రెడ్డి పూర్తి బాధ్యత తీసుకోవాలని కోరారు. గతంలో ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం దేశంలోనే మొట్ట మొదలు అమలు చేస్తానని మాట ఇచ్చి నిలబెట్టుకున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు రాజ్యసభ స్థానాన్ని కేటాయించాలని అందుకు పూర్తి బాధ్యత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యతగా తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్ కి మెమోరాండం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎమ్మార్పియస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ, ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, ఎమ్మార్పియస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటికల దేవేందర్ మాదిగ, వివిధ మండలాల నాయకులు రామస్వామి మాదిగ, మైలారం జంగయ్య మాదిగ,కే ఉపేందర్ మాదిగ, బొర్రా నర్సింహ్మా మాదిగ, మైసయ్య మాదిగ, నరేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## గుట్ట నుండి గుడికి నాగులమ్మ



క్రైమ్ మిర్రర్,మంగపేట: మండలంలోని వాగొడ్డుగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో గల లక్ష్మీ నర్సాపూర్ గ్రామంలో నాగులమ్మ జాతర రెండో రోజు బుధవారం నాగులమ్మ ,సడాలమ్మ రాకతో జాతర ముఖ్య ఘట్టం ప్రారంభమైంది. ఉదయం నాగులమ్మ ప్రధాన పూజారి బాడిశ నాగరమేష్ ఆధ్వర్యంలో ఆదివాసీ పూజారులు వడ్డెలు సమీపంలో ఉన్న గండోర్రె గుట్ట ప్రాంతంలో సుమారు రెండు గంటలకు పైగా నాగులమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేసమయంలో ఎర్రెట్టల గుట్ట వద్దకు వెళ్ళిన పూజారులు సడాలమ్మకు పూజలు చేసి నాగులమ్మను, సడాలమ్మను అర్ధి బిడ్డల డోలు వాయిద్యాల నడుమ తీసుకు వచ్చి,లక్ష్మి నర్సాపూర్ గ్రామంలో నాగులమ్మకు చెందిన డాలు జెండాలతో ఎదుర్కోలు నిర్వహించారు. అనంతరం రమణక్క పేట సమీపంలో గల గోదావరి నది వద్దకు చేరుకొని పూజారులు వివిధ రకాల దళాలతో అభిషేఖాలు,పుణ్యస్నానాలు నిర్వహించారు. అనంతరం నాగులమ్మ ఆలయానికి తీసుకు వచ్చి గద్దెల పై ప్రతిష్టించారు. రాత్రి 8 గంటలకు చుంచుపల్లి గ్రామం నుండి అమ్మవారికి చెందిన అవిరేణి కుండలను ఆదివాసీ మహిళలు ఆలయానికి సమర్పించారు. ఆలయ ధర్మకర్త,మెనిజింగ్ ట్రస్టీ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామి ,పూజ కార్యక్రమాలను పర్యవేక్షించగా పూజారులు సోడి సత్యం,కుర్సం పుల్లయ్య, కట్టం సమ్మక్క,చౌళం భవాని,మడకం సుప్రజ,పోలిశెట్టి స్వరూప,వడ్డెలు కోర్స శ్రీకాంత్ ,మూయబోయిన శివ,తుర్స చిన్నబ్బాయి,కారం రాజేష్ పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి కులపెద్దలు కుర్సం విష్ణుమూర్తి,మడకం రాజేశ్వర్ రావు,చౌళం వెంకటేశ్వర్లు ,కొమరం మాధవ రావు,కొమరం పాపారావు,ఇరప రామకృష్ణ,ఇందారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరు గారూ...!
# 765కేవీ హైటెన్షన్ లైన్ల బాధిత రైతులకు న్యాయం చేయండి

### సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి



క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (కడ్తాల్): రైతుల పొలాల గుండా 765 కేవీ హైటెన్షన్ విద్యుత్ స్తంభాలు, తీగలు వేయడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి అన్నారు. కడ్తాల్ మండలం, పలు గ్రామాల మీదుగా 765కేవీ బీదర్ – మహేశ్వరం నూతన విద్యుత్ లైన్ ఏర్పాటుతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. హైటెన్షన్ విద్యుత్ తీగల ఏర్పాటుతో నష్టపోతున్న రైతులకు న్యాయం చేయాలని బుధవారం రైతులతో కలిసి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ చంద్రారెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. హైటెన్షన్ విద్యుత్ లైన్ల ఏర్పాటుతో వ్యవసాయ భూముల వినియోగాన్ని ప్రభావితం చేస్తుందని, పంట ఉత్పత్తిపై కూడా ప్రభావం చూపుతుందని అన్నారు. కడ్తాల్ గ్రామం శరవేగంగా అభివృద్ధి చెందుతుందడంతో గ్రామానికి సమీపాన విద్యుత్ లైన్ ఏర్పాటుతో అభివృద్ధి ఆగిపోతుందని వాపోయారు. ఈ మేరకు రైతులకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. హైటెన్షన్ విద్యుత్ లైన్ల ఏర్పాటుతో రైతులు తమ పొలాలను వ్యవసాయానికి వినియోగించుకోకపోగా, క్రయవిక్రయాలకు కూడా వీలు లేకుండా తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హై టెన్షన్ స్తంభాలు, విద్యుత్ తీగల ఏర్పాటుతో నష్టపోతున్న రైతులకు న్యాయం జరిగేంతవరకు రైతుల పక్షాన పోరాడతామని, రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ మాజీ ఉప సర్పంచ్ కడారి రామకృష్ణ, గుదే రాములు యాదవ్, గూడూరు జంగా రెడ్డి, గూడూరు పెంటారెడ్డి, క్యాతిక కృష్ణయ్య కందికంటి శ్రీరాములు, గుదే పర్వత్ కుమార్ యాదవ్, గిరి యాదవ్, గోరేటి శ్రీశైలం,గోరేటి చంద్రశేఖర్,జంగయ్య,యాదయ్య,కేశవులు,సత్యనారాయ ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రయోజనం లేని బస్సు షెల్టర్లు

### ఎండకు వర్షానికి తట్టుకోలేక అవస్థలు పడుతున్న ప్రయాణికులు.. నిర్లక్ష్యం వహిస్తున్న ప్రజా ప్రతినిధులు అధికారులు

### మహిళా ప్రజాప్రతినిధులు ఉండి కూడా మహిళల కోసం ఆలోచించకపోవడం విచారకరం

క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు(ఎం) మార్చి04: యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో మోత్కూర్ – రాయగిరి మెయిన్ రోడ్డు పైన ఆత్మకూరు మెయిన్ రోడ్డు వద్ద ఉన్న బస్ స్టాప్ వద్ద మరియు తిమ్మాపురం ఎక్స్ రోడ్ (ఎలిమినేటి మాధవరెడ్డి విగ్రహం, తెలంగాణ తల్లి విగ్రహం)వద్ద గల బస్ షెల్టర్లు ఉపయోగములో లేకుండా పోయాయి. మండల కేంద్రం నుండి వివిధ గ్రామాలకు పట్టణాలకు వివిధ ప్రాంతాలకు నిత్యం వెళ్లివచ్చేవారితో పాటు మండల కేంద్రానికి వివిధ అవసరాల నిమిత్తం ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే అధికారులు ప్రజలు విద్యార్థులు నిత్యం వస్తుంటారు వెళ్తుంటారు. ప్రతిరోజు వందల సంఖ్యలో వస్తుంటారు పోతుంటారు. వారికి అవసరమైన బస్సు షెల్టర్ మరియు మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన ప్రజా ప్రతినిధులు అధికారులు నిర్లక్ష్యం కనబరుస్తున్నారు. ఎండలో ఎండుతూ వర్షంలో తడుస్తూ బస్సుల కోసం ఇతర వాహనాల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. మండల కేంద్రంలో బస్టాండ్ ఉండి కూడా లేని కిందనే ఉన్నట్లుంది. బస్ షెల్టర్లు ఉన్నాను ఉపయోగములో లేకుండా పోయాయి. ప్రజా ప్రతినిధులు అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. బస్ షెల్టర్లను నమ్ముకున్న వారికి కష్టాలు తప్పడం లేదు ప్రయాణికుల కష్టాలు ఏమిటి అని పట్టించుకున్న దాఖలాలు లేవని ప్రయాణికులు వాపోతున్నారు. అధికారులు తీసుకుంటున్న చర్యలు ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ప్రయాణం అంటేనే భయానికి ప్రయాణికులు గురవుతున్నారు. కనీస సౌకర్యాలు లేక రోజు రోజుకు అవస్థలు పెరుగుతున్నాయి తప్పా తగ్గడం లేదు. ఓవైపు అసౌకర్యాలతోను బస్సు షెల్టర్లు మరోవైపు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం అంటేనే అదో పెద్ద సాహసం అనే చెప్పుకోవాలి అంటున్నారు. మామూలుగానే బస్సు కోసం వెయిట్ చేసే ఓపిక ఉన్న బస్ స్టాప్ ల వద్ద కనీస సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రం వాణిజ్యపరంగా అభివృద్ధి



చెందుతున్నను కనీసం బస్సు షెల్టర్లను రిపేరు చేయించలేని దుస్థితిలో పాలన సాగిస్తున్నారు. ఆత్మకూరు(ఎం) బస్ స్టాప్ వద్ద ఉన్న బస్సు షెల్టర్ అత్యంత దారుణంగా దయనీయ స్థితిలో ఉన్నది. కనీసం కూర్చోవడానికి సదుపాయం లేకుండా దర్శనమిస్తున్నది. కనీసం బస్ షెల్టర్ ని కూడా అభివృద్ధి చేయడం లేదని ఇలాంటి ప్రజాప్రతినిధులు అధికారులు ఉండి ఎవరికి ప్రయోజనం అని స్థానిక ప్రజలు వాపోతున్నారు. బస్ షెల్టర్ ని మరమ్మత్తులు చేయించలేని ప్రజా ప్రతినిధులు అధికారులు ఏమి అభివృద్ధి చేస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఒకవైపు వేసవి కాలం సమీపిస్తున్న వేళా ఎండల తీవ్రత క్రమక్రమంగా పెరుగుతుండటం మరోవైపు ఎండకాలం సమీపిస్తున్న తరుణంలో ఆకాల వర్షాలు పడటం జరుతుంటుంది. ఈ అకాల వర్షాల పడటం వలన బస్సులలో ప్రయాణించే ప్రయాణికులు బస్సుల కోసం నిరీక్షిస్తూ తలదాచుకుందామంటే ఉన్న బస్సు షెల్టర్లలో ప్రయాణికులు నిలబడలేని పరిస్థితి నెలకొంది. ప్రజా ప్రతినిధులు అధికారులు నిర్లక్ష్యం వహించడంతో కుక్కలకు అవాసంగా మారింది. ప్రజల సమస్యలను గాలికి వదిలేసి నాయకులు ప్రచార ఆర్భాటాలకి పరిమితమైనారు. ప్రచార అర్భాటలే తప్ప ప్రజా ప్రతినిధులకు ఆర్టీసీ అధికారులకు బస్సు షెల్టర్లను ఎందుకోసం ఏర్పాటు చేస్తున్నామనే అవగాహన లేకపోవడంతో ప్రయాణికులు వాపోతున్నారు. పేరుకు మాత్రమే సకల సదుపాయాలతో ఏర్పాటు చేయాల్సిందిగా నిబంధన పొందుపరుస్తున్నప్పటికీ ఆ తర్వాత ప్రజాప్రతినిధులు కానీ అధికారులు కానీ పట్టించుకోకపోవడం లేదు. ప్రజా ప్రతినిధులు అధికారులు పేపర్ ప్రకటనలకే పరిమితం కాకుండా స్పందించి బస్సు షెల్టర్లకు మరమ్మత్తులు చేసి ప్రయాణికులకు నీడనిచ్చేలా చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. ముఖ్యంగా మహిళ మణులకు ఎదురయ్యే సమస్యలను దృష్టిలో పెట్టుకొని మహిళలకు సౌకర్యాలు(సులబ్ కాంప్లెక్స్, త్రాగునీరు)ఏర్పాటు చేయాలని మహిళా ప్రయాణికులు కోరుతున్నారు. మహిళా ప్రతినిధులు ఉన్నను మహిళల సమస్యలు ఏమిటో అని తెలిసి కూడా మహిళల కోసం సదుపాయాలు కల్పించకపోవడం విచారకరం అని అన్నారు. ఆలోచన చేసి బస్సు షెల్టర్లను పునరుద్ధరించి ప్రయాణికుల కోసం సులబ్ కాంప్లెక్స్ త్రాగడానికి త్రాగునీరు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. మహిళ ప్రయాణికులు ప్రజాప్రతినిధులను ముఖ్యంగా మహిళా ప్రజాప్రతినిధులను మహిళ ప్రయాణికుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఉపాధి హామీ పథకం కింద నిధుల ద్వారా సులభ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని మహిళ ప్రజాప్రతినిధులను కోరుతున్నారు.

# జాతరలు తెలంగాణ సాంప్రదాయాలకు ప్రతీక: ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

క్రైమ్ మిర్రర్ ,వేములపల్లి ప్రతినిధి: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలైన జాతరలను ప్రతి ఒక్కరూ భాగస్వామ్యంగా జరుపుకుంటూ ఆనందాన్ని పంచుకోవాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం నల్గొండ జిల్లా వేములపల్లి మండల పరిధిలోని ఆమలగల్లు గ్రామంలో గల శ్రీ శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి జాతర మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జాతరలు కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలే కాకుండా గ్రామీణ సంస్కృతి, ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించే మహత్తర వేదికలని అన్నారు. తరతరాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం దేవాలయాలు, జాతరల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తూ ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతుందని తెలిపారు. ఆలయాల అభివృద్ధి ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక చైతన్యం పెరుగుతుందని, పర్యాటకాన్ని కూడా ప్రోత్సహించవచ్చని అన్నారు. జాతరలో భాగంగా గత మూడు రోజులుగా ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన కబడ్డీ, కోలాటం, ఎడ్ల పందాలు వంటి సంప్రదాయ క్రీడా పోటీలను ఎమ్మెల్యే ఆసక్తిగా వీక్షించారు. అనంతరం ఆయా పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు బహుమతులు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ తరహా క్రీడలు యువతను క్రీడల వైపు ఆకర్షించడమే కాకుండా గ్రామీణ జీవన విధానాన్ని ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు. అలాగే ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా జబర్దస్త్ కామెడీ



కళాకారులతో నిర్వహించిన వినోద కార్యక్రమాల్లో పాల్గొని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ భక్తులను ఉత్సాహపరిచారు. కుటుంబ సమేతంగా తరలివచ్చిన ప్రజలు నవ్వులు, ఆనందాలతో జాతర వాతావరణాన్ని మరింత ఉత్సవంగా మార్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బ్రహ్మదేవర విద్యాసాగర్, సర్పంచులు పిల్లల సందీప్, ఎలికట్టి భరత్, జగ్రిపోతుల మౌనిక, దేశి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మాలికాంతారెడ్డి, టీపీసీసీ సభ్యుడు చిరుమరి కృష్ణయ్య, స్వరాజ్యలక్ష్మి, కృపయ్య, రావు ఎల్లారెడ్డి, బిఎల్ఆర్ బ్రదర్స్‌తో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొని జాతరను ఘనంగా నిర్వహించారు.

# ఉపాధ్యాయ వృత్తిని అవమానించిన ఆకునూరి మురళీ కమీషన్!



తెలంగాణ విద్యా విధానం రూపకల్పనకు కావాల్సిన సిఫార్సులు రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించేందుకు నియమించబడిన తెలంగాణ విద్యా కమిషన్ ఉపాధ్యాయ వృత్తిని వేతనంతో వెలకట్టడం అత్యంత దురదృష్టకరం. ఇది ఉపాధ్యాయ వృత్తికి అవమానకరం. ఉపాధ్యాయులకు ఇచ్చేది వేతనం కాదు---అది గౌరవభృతి. ఈ సృష్టిలో వెలకట్టలేని వృత్తి ఏదైనా ఉందంటే అది ఉపాధ్యాయ వృత్తి మాత్రమే. అణగారిన వర్గాల పిల్లలకు విద్యాగంధం ప్రభుత్వ పాఠశాలల ద్వారానే అందుతుంది. ప్రస్తుతం ఈ కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ పేద వర్గాలకు అనేక అంశాలలో తీవ్ర నష్టం కలిగించేలా ఉంది. ఉపాధ్యాయుల వేతనాలు తగ్గించాలనే ప్రతిపాదన అత్యంత విచారకరం, కడుపు మండే విషయం. ఇది ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం కూడా అవుతుంది. మన పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ కంటే ఎక్కువ వేతనాలు ఇస్తున్నారు. అది ఈ విద్యా కమిషన్ పెద్దలకు కనిపించలేదా? ముఖ్యంగా, ఈయన గారు అక్కడే పనిచేసి వచ్చారు కదా! జీతాలు ఎక్కువ ఇస్తున్నారన్నా, 30--40 సంవత్సరాలు యవ్వనం మొత్తం ప్రభుత్వానికి, ప్రజలకు సేవ చేసి ఉద్యోగ విరమణ పొందే ఉపాధ్యాయులు, ఉద్యోగులకు చెందాల్సిన బకాయిలను వెంటనే ఇవ్వాలనే ప్రతిపాదన మాత్రం ఈ కమిషన్ పెద్దలకు గుర్తుకురాలేదు.

ఈ కమిషన్‌లో తరగతి గది బోధనలో, విద్యారంగంలో విశేష అనుభవం ఉన్నవారు ఎవరున్నారో ప్రభుత్వం చెప్పాలి. విద్యారంగంలో అనుభవం లేని వ్యక్తులతో విద్యా రంగ మార్పులు, మానవ వనరుల నిర్మాణం ఎలా సాధ్యం? ఇలాంటి కమిషన్ ఏర్పాటు చేయడం రాష్ట్ర ప్రభుత్వపు పెద్ద తప్పిదం. దీన్ని బట్టి ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసి పూర్తిగా ప్రైవేట్, కార్పొరేట్ పరం చేయాలనే కుట్ర జరుగుతోందని అనుమానం కలుగుతోంది.

ఇప్పటికే మేధావులు రాష్ట్రం, దేశం విడిచి వలస వెళ్తున్నారు. అనేక మంది విజ్ఞానవంతులు సాఫ్ట్‌వేర్, వైద్య, ఇతర ప్రభుత్వ ఉద్యోగాలకు వెళ్తున్నారు కానీ ఉపాధ్యాయ వృత్తిలోకి రావడానికి ఆసక్తి చూపడం లేదు. ఇప్పుడు ఈ రిపోర్ట్ అమలు అయితే ప్రజ్ఞాపాటవాలు ఉన్న మేధావులు ఉపాధ్యాయ వృత్తిలోకి రానే రారు. అంటే ప్రభుత్వమే విద్యారంగాన్ని నిర్వీర్యం చేసి ప్రైవేటీకరణ దిశగా నడిపిస్తోందా అన్న అనుమానం తప్పదు. దీని వల్ల అణగారిన వర్గాల పేద పిల్లలకు తీవ్ర నష్టం జరుగుతుంది. తస్మాత్ జాగ్రత్త. తద్వారా భవిష్యత్తులో దేశానికే నష్టం జరుగుతుంది. విద్యారంగాన్ని ఆదాయం--వ్యయాలతో ముడిపెట్టకూడదనే విషయం ఈ గొప్ప విద్యా కమిషన్ పెద్దలకు తెలియదా?

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు భారతదేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా మాది సంపన్న రాష్ట్రం అని అత్యధికంగా జీతాలు తీసుకుంటున్నారు. కొంతమంది మాజీ ప్రజా ప్రతినిధులు రెండు - మూడు పెన్షన్స్ తీసుకుంటున్నారు. మరి విద్యారంగంపై సరైన అవగాహన లేని ఈ విద్యా కమిషన్ ఈ విషయాన్ని కూడా తమ రిపోర్ట్‌లో చేర్చితే బాగుండేది.

రాష్ట్రంలో ఇప్పటికే ప్రభుత్వం, పంచాయితీరాజ్, ఎయిడెడ్, కెజిబివి, మోడల్, రెసిడెన్సియల్,ాజ, ాు, దీజ,మైనార్టీ గురుకులాల స్కూల్స్ , ప్రయివేట్ ఇలా అనేక రకాలుగా ఉన్నాయి.కేంద్ర ప్రభుత్వం నిర్వహించే నవోదయ స్కూల్స్, కేంద్రీయ విద్యాలయాలు ఉన్నాయి. ఇటీవల కేంద్ర ప్రభుత్వం కోట్ల రూపాయిలు ఖర్చు చేస్తున్న పి.ఎమ్.శ్రీ స్కూల్స్ ఉన్నాయి. ఒక్కొక్క ప్రభుత్వం వచ్చి ఒక్కోరకమైన శిక్షణలు, స్కూల్స్ ను ప్రారంభిస్తుంది. ఇప్పటికే ఉన్న స్కూల్స్ ను గాలికి వదిలేస్తున్నారు. మళ్ళీ ఇప్పుడున్న ప్రభుత్వం పబ్లిక్ స్కూల్స్ అంటుంది.మళ్ళీ మరొకాయన వచ్చి మరోటి అంటారు. దీనితో ఉపాధ్యాయులు బదనాం కావడం జరుగుతుంది. అందుకే పాఠశాల విద్యను రాజకీయాలకు సంబంధం లేని ఒకే స్వతంత్ర యాజమాన్యం కిందకు తీసుక రావాలి. నాణ్యమైన విద్యను అన్నికులాల వారికి ఒకే దగ్గర అందించాలి.

ప్రస్తుతం స్కాలర్‌షిప్‌లు పొందేది అత్యధికంగా గ్రామీణ పేద కుటుంబాల పిల్లలే. ఇప్పటికే ప్రభుత్వం ఇచ్చే స్కాలర్‌షిప్‌లు సకాలంలో అందక వారి చదువులు మధ్యలోనే ఆగిపోతున్నాయి. ఈ రిపోర్ట్ అమలు అయితే స్కాలర్షిప్ లు రాక వీరి భవిష్యత్తు ఏమవుతుంది? ఇది కార్పొరేట్ విద్యా సంస్థలకే లాభం చేకూరుస్తుంది. పేదలకు ఉన్నత విద్యను దూరం చేస్తుంది.

పూర్తిగా ఆంగ్ల మాధ్యమంలోనే విద్యాభ్యాసం అనడం కూడా సరైంది కాదు. ఇప్పటికే ఆంగ్ల మాధ్యమంలో చదువుతున్న ప్రాథమిక స్థాయి విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతోంది. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం ప్రాథమిక విద్య మాతృభాషలోనే బోధించాలి. ప్రతి ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక విద్యను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి.

ప్రాథమిక పాఠశాలల్లో బోధించే ఉపాధ్యాయులకు పీజీ, బీఈడ్ తప్పనిసరి అని ప్రతిపాదించడం కూడా అనవసరం. పేద కుటుంబాల పిల్లలు ఎంతమంది పీజీ వరకు చదువగలరో ఆలోచించాలి. కలెక్టర్ కావడానికి డిగ్రీ సరిపోతుంది కానీ ప్రాథమిక ఉపాధ్యాయుడు కావాలంటే పీజీ కావాలంటారా? జీతం మాత్రం కలెక్టర్ కంటే తక్కువగా ఇవ్వాలంటారా? ఇది ఎక్కడి న్యాయం? ప్రాథమిక బోధనకు డిగ్రీ ం ఋజ లేదా దీ.జుు సరిపోతుంది. పీజీలు అవసరం లేదు.

పన్నెండో తరగతిలో మాత్రమే బోర్డు పరీక్ష నిర్వహించడం సరైంది కాదు. పదో, పన్నెండో తరగతుల్లో తప్పనిసరిగా బోర్డు పరీక్షలు నిర్వహించినప్పుడే నాణ్యమైన విద్య సాధ్యం. లేకుంటే విద్యార్థులు, ఉపాధ్యాయుల్లో నిర్లిప్తత పెరుగుతుంది. పదో తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు 3--4 నెలలు ప్రత్యేక శిక్షణ ఇచ్చి మళ్లీ పరీక్ష నిర్వహించి పదకొండో తరగతికి పంపాలి. పన్నెండో తరగతిలో ఒక్కసారే బోర్డు పరీక్ష అంటే అనేక మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యి కూలీలుగా మారే ప్రమాదం ఉంది. ఉన్నత విద్య అవకాశాలు కోల్పోతారు.కనీస ఉత్తీర్ణత శాతాన్ని 45% కు పెంచాలనడం కూడా అశాస్త్రీయం. ప్రస్తుతం ఉన్న 35% సరిపోతుంది. సరైన వసతులు కల్పించకుండా ఉత్తీర్ణత మార్కులు పెంచడం పేదలకు విద్య అందని ద్రాక్షే అవుతుంది.

ఉపాధ్యాయుల నియామక విధానం కూడా లోపభూయిష్టంగా ఉంది. ఒక క్లర్క్‌గా చేరిన ఉద్యోగి ప్రమోషన్ ద్వారా కలెక్టర్ వరకు వెళ్లొచ్చు కానీ ఉపాధ్యాయుడు మాత్రం పై పోస్టుకు అర్హుడు కాదా? ఇది ఎక్కడి న్యాయం?రాష్ట్ర ముఖ్యమంత్రి గారు స్పందించి ఈ కమిషన్ ఇచ్చిన రిపోర్ట్‌ను పరిగణలోకి తీసుకోకుండా, విద్యారంగంలో నిష్ణాతులైన విద్యావేత్తలతో కొత్త కమిటీ ఏర్పాటు చేసి మళ్లీ అభిప్రాయాలు సేకరించాలని కోరుతున్నాను.

తీకుళ్ళ సాయిరెడ్డి
రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు
ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (APUS) &
తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (TPUS)



## కేఎల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 100 మంది విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ!



**నల్లగొండ, క్రైమ్ మిర్రర్:** ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు రాణించాలన్నారు నల్లగొండ 9వ డివిజన్ కార్పొరేటర్ బాణావత్ దీప్లా నాయక్. ప్రైవేటు విద్యార్థులతో పోల్చితే ప్రభుత్వ విద్యార్థులకు వనరులు తక్కువగా ఉన్నా, చదువుల్లో అద్భుతంగా రాణిస్తున్నారని ప్రశంసించారు. నల్లగొండ 9వ డివిజన్ పరిధిలోని గంధంవారిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 100 మంది విద్యార్థులకు కేఎల్ ఫౌండేషన్ కొత్త భాను చందర్ యాదవ్ తో కలిసి పరీక్షా సామాగ్రితో పాటు ఇంగ్లీష్ డిక్షనరీలను అందజేశారు.

**దాతల సాకారం ఉపయోగించుకోవాలి!**

ఈ సందర్భంగా మాట్లాడిన కార్పొరేటర్ దీప్లా నాయక్, భాను చందర్ యాదవ్ లాంటి వ్యక్తులు, వారి సంస్థలు ప్రభుత్వ విద్యార్థులు అవసరమైన సామాగ్రిని అందించడం సంతోషంగా ఉందన్నారు. దాతల నుంచి అందిన సాకారాన్ని విద్యార్థులు అందిపుచ్చుకోవాలని దీప్లానాయక్ సూచించారు.

**చదవులో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలి!**

అటు ఖూ ఫౌండేషన్ భాను చందర్ యాదవ్.. పరీక్షలు దగ్గర పడుతున్న నేపథ్యంలో విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల నుంచి వచ్చిన వాళ్లే ఈ రోజు ఉన్నత స్థానాల్లో ఉన్నారని గుర్తు చేశారు. పరీక్షల సమయంలో అవసరమైన సామగ్రి అందించడం ద్వారా విద్యార్థులు మంచి ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలని భాను చందర్ ఆంక్షించారు. తమ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అవసరమైన సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూనే ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వజ్జ శ్రీనివాస్ యాదవ్, చిన్నాల ఆంజనేయులు, మాధవరెడ్డి,ముత్తిరెడ్డి, జల్లాల జానయ్య, మంటిపెల్లి లింగయ్య, కందుల శ్రీనివాస్, చిన్నాల అంజయ్య, ఆవుల కిరణ్, చిన్నాల భాస్కర్, బోడా వంశీ, మన్నే అశోక్, చిన్నాల సాయి కుమార్, జల్లెల్ల వెంకటెష్, స్థానిక నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## హోలీ వేళ అనంద హెల

గండిపేట(క్రైం మిర్రర్): హోలీ పండుగను పురస్కరించుకోని మణికొండ, నెక్నాంపూర్ డివిజన్‌ల బీఆర్ఎస్ నాయకులు పవిత్రమైన హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. పురాణ గాథలతో ముడిపడి దేశవ్యాప్తంగా హింధువులు జరుపుకునే పండుగగా ప్రతి యేటా ఫాల్గుణ మాసంలోని శుక్ల పక్షం పౌర్ణమి తిథి రోజు జరుపుకోవడం ఆనవాయితీగా చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా హోలీ వేడుకలను నిర్వహిస్తారన్నారు. హోలీ సందర్భంగా ఆధ్మాత్మికతో కూడుకున్న విశేశాలుగా కామ దహనం తో పాటు రంగుల పండుగగా ఎంతో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కుంభగళ్ళ ధనరాజ్, గుట్టమీది నరేందర్, బోమ్ము ఉపేందర్ నాథ్ రెడ్డి, అందే లక్ష్మణరావు, సుమనళిని, రేఖ, షేక్ ఆరిఫ్, బిందు, దేవిప్రియ, జైరామ్, శ్రీధర్, భాను చందర్, ముత్తంగి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఉద్యమాలకు పెన్షనర్లు సిద్ధంకండి

**ఉపాధ్యాయ ఉద్యోగులు బాసటగా నిలవాలి .. ఎస్జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య**




**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ బ్యూరో) :** రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు తమకు రావలసిన ఉద్యోగ విరమణ బకాయిలకై ఉద్యమానికి సిద్ధం కావాలని పెన్షనర్లు చేసే ఉద్యమానికి ఉపాధ్యాయ ఉద్యోగులు బాసటగా నిలవాలని ఎస్జిపిఏటి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య పెన్షనర్లకు పిలుపు ఇచ్చారు.బుధవారం నాడు కృషిభవన్ లో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశానికి అధ్యక్షత వహించి పరిశ పుల్లయ్య మాట్లాడుతూ పెన్షనర్ల ఉద్యోగ విరమణ బకాయిలు ఇతర సమస్యలపట్ల ప్రభుత్వ నిర్లిప్త వైఖరి శోచనీయమన్నారు.ఉద్యోగ విరమణ బకాయిల కోసం రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల ఉద్యమాలకు ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలు బాసటగా నిలవాలని పుల్లయ్య కోరారు.రానున్న రాష్ట్ర బడ్జెట్ లో పెన్షనర్ల బకాయిలకై ప్రత్యేకంగా ఇరవై వేల కోట్లు కేటాయించాలని పెన్షనర్ల కోసం ప్రత్యేకంగా డైరక్టరేట్ ఏర్పాటు చేయాలని మార్కెట్ కమిటీ గ్రంధాలయ పెన్షనర్లకు ట్రెజరి ద్వారా పెన్షన్లు చెల్లించాలని ఎస్జిపిఏటి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు పుల్లయ్య తెలిపారు.పదుల సంఖ్యలో పెన్షనర్ల వరుస మరణాలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరం అని ఇప్పటికైనా పెన్షనర్ల సమస్యలపట్ల ప్రభుత్వం నిర్లిప్త వైఖరి మార్చుకోవాలని పెండింగ్ డిఆర్ ను పెన్షనర్లకు ఏకమొత్తంగాచెల్లించాలనిపిఆర్సి ని సత్వరం ప్రకటించాలని తమ సంఘం కోరుతున్నట్లు పరిశపుల్లయ్య తెలిపారు. స్వతంత్ర దేశమైన ఇరాన్ లో వందలాది పౌరుల మరణాలకు ఆదేశ సుప్రీం ఆయతుల్లా ఖమేని తదితరుల మరణాలకు కారణమైన అమెరికా మరియు ఇజ్రాయెల్ యుద్ధోన్మాద చర్యలను సమావేశం నిరసించింది.సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాయలరవికుమార్ అసోసియేట్ అధ్యక్షులు కనపర్తి వెంకటేశ్వర్లు మహిళా కార్యదర్శి బోజెడ్ల కృష్ణకుమారి కార్యదర్శులు రాధాకృష్ణ ప్రసాదరావు నాగప్రసాద్ హుస్సేన్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595

## బాధితుల అండగా బిఆర్ఎస్ పార్టీ



నిజాంపేట్, క్రైమ్ మిర్రర్: నిజాంపేట్ సర్కిల్ బాచుపల్లి రోడ్డు లో మంగళవారం రాత్రి అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులకు బిఆర్ఎస్ పార్టీ అండగా నిలబడింది. కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాధితులకు బుధవారం రాత్రి బాధితులకు ఆహారం, మంచినీళ్లు, బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, ఆర్గనైజేషన్ సెక్రటరీ సాంబశివరెడ్డి, నాయకులు ఉప్పు జస్వంత్, జలగం చంద్రయ్య, ఎల్లయ్య, బిక్షపతి, ప్రదీప్ మల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నర్సింగరావు, రమణ బాబు, కురుమూర్తి, అంజన్ కుమార్ యాదవ్, రవీంద్రబాబు, రమేష్, సలీం బాయ్, మహిళా నాయకులు లలిత, కృష్ణ మంజరి, స్వర్ణకుమారి, ఉప్పు శిల్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిపై కన్నేసిన మట్టి మాఫియా....!

**రెవెన్యూ అధికారులనె. బురిడి కొట్టిస్తున్న దళారులు**

**అక్రమంగా మట్టిని తవ్వి టిప్పర్లతొ తరలిస్తున్న మాఫియా...**

**రెవెన్యూ అధికారులు అడ్డుగా పెట్టిన జెసిబితో తొలగించి మట్టి తరలింపు**

**మట్టి మాఫియాపై వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్**

**నిఘా వ్యవస్థ నిద్రిస్తే... క్రైమ్ మిర్రర్ కాపు కాస్తుంది.**







**మహేశ్వరం ప్రతినిధి ( క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ జిహెచ్ఎంసి పరిధిలో పహాడి షరీఫ్ నుండి రావిర్యాల కు వెళ్ళే ప్రధాన రోడ్డులో ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 1/1 లో గతంలో కూడా అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని తెలిసిన మహేశ్వరం రెవెన్యూ అధికారులు ప్రహడి గోడ పెట్టారు. ఇప్పుడు గత రెండు , మూడు రోజుల నుండి రాత్రి 11 గంటల నుండి గుట్టు చప్పుడు కాకుండా టిప్పర్లతో మట్టిని తరలిస్తున్నారు.వెంటనే అక్రమంగా మట్టిని తరలిస్తున్న మట్టి మాఫియా పై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలకు అధికారులను కోరుతున్నారు. గతంలో ఇదే మట్టి మాఫియా ఇదే స్థలంలో అక్రమంగా మట్టి తరలిస్తున్న విషయాన్ని పలు పత్రికలలో కథనాలు రావడంతో అప్పటి రెవెన్యూ అధికారి ఎమ్మార్వో, చర్యలు తీసుకొని అక్కడకి పోకుండా ఫ్రీ కాస్ట్ ఏర్పాటు చేశారు.బరితెగించిన మట్టి మాఫియా భయం లేకుండా యేదేచ్ఛగా ఫ్రీ కాస్ట్ ను తొలగించి గుట్టు చప్పుడు కాకుండా అక్రమంగా అర్ధరాత్రి హిటచ్ జెసిబి లతో అక్రమంగా టిప్పర్ల కొద్ది మట్టిని తరలిస్తున్నారు. తక్షణమే మహేశ్వరం ఎమ్మార్వో రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## మీసేవ అప్లికేషన్ మొబైల్ యాప్ లో సర్టిఫికెట్ లకు జిపివో లకు ట్యాబ్ సిమ్ ఇవ్వాలని వినతి

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ బ్యూరో) :** మీసేవ అప్లికేషన్ మొబైల్ యాప్ లో సర్టిఫికెట్ లు ధృవీకరించుటకు జీపీవో లకు టాబ్ సిమ్ కార్డ్ ఇవ్వాలని కలెక్టర్ కి గ్రామ పాలన అధికారుల సంఘం తెలంగాణ జిల్లా అధ్యక్షులు చీమల నాగేంద్రబాబు ఆధ్వర్యంలో మెమొరాండం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చీమల నాగేంద్రబాబు కోటేశ్వరరావు బాల మురళి కృష్ణ జమ్మూ శ్రీవాణి మక్కాల శ్రీను కిషోర్ రాంచందర్ బాలరాజు దన్నూరి ప్రసాద్ రాము రాంచందర్ బంక కృష్ణయ్య భాష హైమద్ నక్క భాస్కర్ అన్నం రవి కుమార్ కొండల్ రావు బాలు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగిలో ఘనంగా హోలీ..



**గండిపేట(క్రైం మిర్రర్):** హోలీ పండుగను ప్రతి ఒక్కరు ఆనందోత్సవాల మధ్య జరుపుకోవడం హర్షనీయమని నార్సింగి మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్‌కుమార్ అన్నారు. ఆయన అందరికి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఒకరికొకరు రంగులు పూసుకోని ఆనందోత్సవాలతో హోలీ నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో మదర్‌వలి శ్రీనివాస్, రాము తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ విశ్వవిద్యాలయం రైతులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం




**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం , రాజేంద్రనగర్‌లోని నేల ఆరోగ్య విభాగం, సి-నారే ఆధ్వర్యంలో "నేల పరీక్షలు, స్థానిక వాతావరణ ప్రభావాలు, పంటల వ్యవస్థలు సేంద్రియ ఎరువుల వినియోగం" పై రైతులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం వారి సౌజన్యం తో బుధవారం సెంటర్ ఫర్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ లో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పరిశోధన సంచాలకులు డా. ఎం. బలరాం మాట్లాడుతూ నేల పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం చేయడం ద్వారా పంటల దిగుబడి పెరగడంతో పాటు నేల ఆరోగ్యం దీర్ఘకాలికంగా మెరుగుపడుతుందని తెలిపారు. సమతుల్య ఎరువుల వినియోగం, సేంద్రియ ఎరువుల ప్రాముఖ్యత, మరియు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించడం ద్వారా సుస్థిర వ్యవసాయాన్ని సాధించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ రకమైన శిక్షణ ద్వారా స్వంతంగా లాబరేటరీని ఏర్పాటు చేసుకునే నైపుణ్యం పొందవచ్చని తెలిపారు. తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రాజెక్ట్ ఆఫీసర్, అసిస్టెంట్ మెంబర్ సెక్రటరీ డా. ఎస్. శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులకు శాస్త్రీయ వ్యవసాయ పరిజ్ఞానం చేరేలా ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని చెప్పారు. పరిశోధనా సంస్థలు అభివృద్ధి చేసిన సాంకేతికతలను రైతులకు చేరవేయడం ద్వారా వ్యవసాయ ఉత్పాదకతను పెంచవచ్చని తెలిపారు. డా. ఎం. జగన్ మోహన్ రెడ్డి, డైరెక్టర్, సి-హెచ్ఆర్‌డీ ఈ శిక్షణ కార్యక్రమం రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతికతలను పరిచయం చేయడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని అన్నారు. కార్యక్రమ ప్రారంభంలో డా. ఎ. మాధవి, ప్రిన్సిపల్ సైంటిస్ట్,హెడ్, నేల ఆరోగ్య విభాగం , సి-నారే సభకు స్వాగతం పలికి, శిక్షణ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యాలను వివరించారు. ఈ శిక్షణలో నేల నమూనాల సేకరణ, నేల పరీక్ష విధానాలు, నేల పరీక్ష ఫలితాల విశ్లేషణ, వాతావరణ ప్రభావాల అవగాహన, పంటల ప్రణాళిక మరియు సేంద్రియ ఎరువుల వినియోగం వంటి అంశాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేల ఆరోగ్య విభాగం ప్రధాన శాస్త్రవేత్తలు డా. శ్రీదేవి, డా. సుకృత కుమార్ , డా. ఎం. శంకర్, డా . రెడ్డి ప్రియ పాల్గొన్నారు.

# ప్రేమ సమైక్యతకు ప్రతీక హోలీ

**అత్తాపూర్ లక్ష్మీనగర్‌లో ఏబీసీ లాఫింగ్ క్లబ్ అత్తాపూర్ యోగా సెంటర్ ఆధ్వర్యంలో వేడుకలు**





గండిపేట(క్రైం మిర్రర్): కులమత వర్గ బేధాలు లేకుండా అందరూ ఒకరినొకరు రంగులు పూసుకుంటూ ఆనందంతో గడిపే హోలీ పండుగ సామాజిక ఐక్యతకు నిదర్శనమని ఏబీసీ లాఫింగ్ క్లబ్ అత్తాపూర్ యోగా సెంటర్ గౌరవ అధ్యక్షులు, ప్రముఖ డాక్టర్ బి.సీతారాం అన్నారు. లక్ష్మినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ జీహెచ్ఎంసీ పార్క్ అత్తాపూర్‌లో ఏబీసీ లాఫింగ్ క్లబ్ యోగా సెంటర్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు అధ్యక్షత వహించిన ఏబీసీ లాఫింగ్ క్లబ్ అత్తాపూర్ యోగా సెంటర్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ బి.సీతారాం మాట్లాడుతూ హోలీ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తు అని అన్నారు. తెలంగాణ ఎకనామిక్ ఫోరం అధ్యక్షులు రచయిత కాలమిస్ట్ నేదునూరి కనకయ్య మాట్లాడుతూ పాత గొడవలు మర్చిపోయి స్నేహితులు బంధువులతో కలిసి మెలిసి ఉండడానికి పండుగ ఒక మంచి అవకాశం అని హోలీ కేవలం రంగులు చల్లుకోవడమే కాక ప్రేమ సంతోషం ఐక్యతకు ప్రతీక హోలీ అంటే కేవలం రంగుల హంగామా కాదు మనసులోని మౌనాలను కరిగించే ఒక స్నేహ స్పర్శ కొత్త ఆశలకు చిరునవ్వు పంచే హోలీ ప్రశాంతత మమత మానవీయత వికాసానికి ప్రతీకగా నిలుస్తుంది అన్నారు. ఎసిబి లాఫింగ్ క్లబ్ కార్య నిర్వాహక అధ్యక్షులు డాక్టర్ శ్రీమతి బి భానుమతి మాట్లాడుతూ హోలీ పండుగ విజయానికి చిహ్నం అని ప్రహ్లాదునీ భక్తి హోళికా దహనం ధర్మం నిలిచిన విజయ కిరణం హోలీ అని అభివర్ణించారు. హోలీ పండుగ మానసిక ఉల్లాసాన్ని కల్పిస్తుందని రంగులతో ఆడుకోవడం వల్ల శరీరంలో హ్యాపీ హార్మోన్స్ విడుదలై ఒత్తిడి తగ్గి మానసిక స్థితి మెరుగుపడు తుందని డాక్టర్ భానుమతి అన్నారు.హోలీ వేడుకల్లో ఏబీసీ లాఫింగ్ క్లబ్ అత్తాపూర్ యోగ సెంటర్ సభ్యులు రామ్మోహన్, బుచ్చయ్య, గోపాల్ రెడ్డి , మురళీధర్ రావు, నరసింహ, ఎస్ ఎస్ ఎన్ మూర్తి , ఉమామహేశ్వరరావు, పంచాక్షర రావు, మహిళా సభ్యులు పావని, అనురాధ, పి సుజాత, కె సుజాత, సుజాత, నేదునూరి సరిత, కుమారి విజయశ్రీ, ప్రసన్న, శమంతకమణి, రేఖ, ప్రేమలత, విజయ, డాక్టర్ భానుమతి తదితరులు హోలీ రంగులు చల్లుకొని హోలీ వేడుకల ల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణ లో భాగంగా చెత్తను ఎత్తివేయిస్తున్న మాజీ కార్పొరేటర్ సతీష్ గౌడ్



**బాలానగర్,మార్చి 04 (క్రైమ్ మిర్రర్)::** బతకమ్మ రోడ్డు లో చెత్త పేరుకు పోయిందని స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గతవారం డిప్యూటీ కమిషనర్ డాకు నాయక్ తో కలసి పర్యటించిన విషయం విదితమే. దానిలో భాగంగా బుధవారము ఎస్ఎఫ్ఏ, ఎం ఎం సి కార్మికులు చెత్తను మరియు పాత సోఫా లను పాత బెడ్ లను తీసివేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ చెత్త అనేది నిరంతర ప్రక్రియ రాత్రి వేళలు ప్రజలు అవగాహన రాహిత్యంతో ఇంటింటికి ఎమ్మెల్సీ ఆధ్వర్యంలో ఆటో రిక్షాలు వచ్చినప్పటికీ వారికిచ్చే వంద రూపాయల కోసం వెనుకడు వేస్తూ అవగాహన రహస్యంతో రోడ్లపై చెత్తను విసురు వేస్తూ ఉండడం జరుగుతుంది. ప్రజల సౌకర్యార్థమే బిఆర్ఎస్ ప్రభుత్వ ఆయాంలో ఇక్కడ చెత్త కలెక్టింగ్ పాయింట్ పెట్టి బతుకమ్మ రోడ్ ని నీట్ గా పెట్టడం జరిగింది. గతంలో బతుకమ్మ రోడ్డు మొత్తం చెత్త పేరుకుపోయి అద్వానంగా ఉండేది అది గమనించాలి అలా వేసిన చెత్తను అయి ఉదయం లేదా మధ్యాహ్నం వరకు చెత్తను ఎం ఎం సి క్లీన్ చేయడం జరుగుతుంది అది ప్రజలు గమనించాలని ఇలాగే ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకు వచ్చినట్లయితే వెంటనే పరిష్కరిస్తామని అన్నారు.

## ముస్లీం టీచర్లకు ఇఫ్తార్ విందు ఇచ్చిన హిందూ ఉపాధ్యాయులు!

**మత సామరస్యాన్ని చాటిన రంజాన్ మాసం**

**ముస్లీం టీచర్లకు హిందూ టీచర్ల ఇఫ్తార్ పార్టీ**

**నల్లగొండలో హిందూ-ముస్లీం భాయి భాయి!**

ఈ పాఠశాలలోని హిందూ ఉపాధ్యాయనీ పాధ్యాయులు, రంజాన్ మాసం సందర్భంగా ఉపవాసం ఉంటున్న ముస్లీం ఉపాధ్యాయనీ, పాధ్యాయులకు పండ్లతో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టీచర్లు అంతా కలిసి ఈ విందులో పాల్గొని ఫలహారాలు తీసుకున్నారు. ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ప్రపంచ వ్యాప్తంగా యుద్ధ వాతావరణం నలకొన్న వేళ భారతీయులుగా అంతా కలిసి మెలిసి, సోదరభావంతో మెలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యూసుఫుద్దీన్, ఉపాధ్యాయులు అలీముద్దీన్, రఫీక్ అహ్మద్, లాజర్, వెంకట్, శ్రీనివాస్, జాన్ లీ, కృష్ణారెడ్డి, యాదగిరిరెడ్డి, మాధవరెడ్డి, జాన్, ఖధీర్, ఉమా, నసీమా, అస్మా, సబిహా, పార్వతమ్మ, పర్వీన్, బాలునాయక్, సంధ్య రాణి, అతర్ సుల్తానా, సరళ తదితరులు పాల్గొన్నారు.



# పేదవాడి సొంతింటి కల నెరవేరుస్తాం

**హుజూర్ నగర్ లో 1000 ఇందిరమ్మ ఇళ్లు**

**త్వరలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందజేస్తాం**

**110 ఎకరాలలో నిర్మించిన మోడల్ హౌసింగ్ కాలనీని పరిశీలించిన మంత్రి**

**అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు**

**రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**క్రైమ్ మిర్రర్,హుజూర్ నగర్:** హుజుర్నగర్ నియోజకవర్గ కేంద్రంలోని రామస్వామి గుట్టవద్ద 110 ఎకరాలలో నిర్మించిన మోడల్ హౌసింగ్ కాలనీని ఈ నెల రెండవ వారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కె నల్లమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.బుధవారం హుజుర్నగర్ నియోజకవర్గ కేంద్రంలోనీ రామస్వామి గుట్ట వద్ద నిర్మించిన మోడల్ హౌసింగ్ కాలనీని ఆయన పరిశీలించారు. అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, ఆదర్శ గృహ కాలనీ ప్రారంభానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానించినట్లు చెప్పారు.అవసరమైతే అదనపు సమయం పనిచేసి అయినా వచ్చే ఒక వారంలో అన్ని పనులు పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. హుజూర్‌నగర్ సమీపంలోని రామస్వామి గుట్టలో 110 ఎకరాల విస్తీర్ణంలో ఈ కాలనీ నిర్మించబడిందని, ఇందులో 2,160 కుటుంబాలకు సింగిల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించనున్నట్లు ఆయన తెలిపారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గృహ నిర్మాణ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అయితే 2014 లో రాష్ట్ర విభజన తర్వాత ఈ ప్రాజెక్ట్ నిర్లక్ష్యానికి గురైందని ఆయన పేర్కొన్నారు.2023లో కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ప్రాజెక్ట్ పునరుద్ధరణకు చర్యలు ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు. “ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గృహ నిర్మాణ శాఖా మంత్రిగా ప్రారంభించిన ఈ ప్రాజెక్ట్‌కు ఎట్టకేలకు తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాకే తుదిదశకు చేరుకుందన్నారు. 110 ఎకరాల విస్తీర్ణంలో రూ.125 కోట్ల వ్యయంతో (భూసేకరణ ఖర్చులు మినహా, ఎకరానికి రూ.1 కోట్లకు పైగా చెల్లించ బడింది) ఈ గృహ కాలనీ నిర్మించబడింది. మొత్తం 2,160 ఆధునిక సింగిల్ బెడ్‌రూమ్ ఫ్లాట్లు నిర్మించి అంతే సంఖ్యలో కుటుంబాలకు వసతి కల్పించనున్నారు.ఈ భూమిని ఎండోమెంట్స్ శాఖ నుంచి పూర్తి మార్కెట్ విలువ చెల్లించి, చట్టబద్ధమైన అన్ని అనుమతులతో ప్రభుత్వమే కొనుగోలు చేసిందని మంత్రి స్పష్టం చేశారు.మార్కెట్ విలువ చెల్లించి ఎండోమెంట్స్ శాఖ నుంచి భూమిని కొనుగోలు చేసి, అన్ని చట్టపరమైన నిబంధనలు పాటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఈ కాలనీ నిర్మాణం చేపట్టింది,” అని మంత్రి వివరించారు. ఒకప్పుడు నిర్లక్ష్యానికి గురైన ఈ ప్రాంతాన్ని సుసంపన్నమైన కాలనీగా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకెళ్లినట్లు ఆయన చెప్పారు.ఈ ప్రాజెక్ట్ ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు, అత్యంత పేద కుటుంబాలు, గ్రామీణ కూలీలు, రైస్ మిల్ కార్మికులు, హుజూర్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు మరియు సమీప గ్రామాల నివాసితుల కోసం ఉద్దేశించబడింది.

లబ్ధిదారుల ఎంపిక పూర్తిగా పారదర్శకంగా జరగాలని మంత్రి దృష్టి పెట్టారు. స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి ఆధ్వర్యంలో అధికారుల బృందానికి ఈ బాధ్యత అప్పగించినట్లు ఆయన తెలిపారు.లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని, అర్హత లేని వారికి ఈ జాబితాలో పేరు ఉండకూడదని అని మంత్రి స్పష్టం చేశారు.మొదటి దశలో కేవలం 1,000 మంది లబ్ధిదారులను మాత్రమే ఖరారు చేస్తున్నామని అత్యంత అర్హులైన వారికి ప్రాధాన్యం ఇచ్చి,సూక్ష్మంగా పరిశీలించి ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా ఈ ప్రక్రియ చేపడుతున్నట్లు ఆయన చెప్పారు.ప్రారంభోత్సవానికి సన్నాహాలు కొనసాగుతు న్నాయని కాలనీ మరియు పరిసర ప్రాంతాలను సుందరీకారుస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ కె నరసింహ, హౌసింగ్ పీడీ సిద్ధార్థ, అర్టికల్చర్ పిడి నాగయ్య, ఆర్డీవో శ్రీనివాసులు, మున్సిపల్ చైర్పర్సన్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్, జిల్లా డీసీసీ అధ్యక్షులు నరసయ్య, తహసిల్దార్ కవిత, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జైలు నుంచి విడుదలయిన బాల్క తదితరులు

**క్యాతన్‌పలల్లిలో మంత్రి వివేక గూండాగిరీ**

**మీడియా ముందు బాల్క సుమన్ ఆరోపణలు**

ఆదిలాబాద్: బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆదిలాబాద్ జైలు నుంచి బెయిల్‌పై విడుదలయ్యారు. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నిక సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్ సహా బీఆర్ఎస్ నాయకులపై పెట్టిన అక్రమ కేసులో జిల్లా సెషన్స్ కోర్టు సోమవారం బెయిల్ మంజూరు చేయడంతో ఆయన బయటకొచ్చారు. బాల్క సుమన్‌తో పాటు రాజారెడ్డి, అనిల్, లక్ష్మీకాంత్ బెయిల్‌పై విడుదలయ్యారు. ఈ సందర్భంగా బాల్క సుమన్ మీడియాతో మాట్లాడుతూ.. మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నిక సందర్భంగా క్యాతనపల్లి మున్సిపల్ ఆఫీసుకు వెళ్తుండగా పోలీసులు అడ్డుకున్నారని తెలిపారు. మంత్రి వివేక్ వెంకటస్వామి కాన్వాయ్‌ను ఎలా పంపించారని అడిగితే పోలీసులు తమపై లాఠీ చార్జి చేశారని పేర్కొన్నారు. వాళ్లు దాడి చేస్తే.. మాపైనే రివర్స్‌లో కేసు పెట్టారని మండిపడ్డారు. ఈ ఘటనలో 22 మందిపై అక్రమ కేసులు పెట్టారని చెప్పారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో కేవలం 7 స్థానాల్లో మాత్రమే గెలిచిన కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ పీఠం ఎలా వస్తుందని మండిపడ్డారు. ప్రజా తీర్పును మంత్రి వివేక్ గౌరవించడం లేదని విమర్శించారు. జిల్లాలోని కలెక్టర్ నుంచి తహశీల్దార్ వరకు ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఉద్యోగుల్లా కాకుండా విశాఖ ఇండస్ట్రీస్ ఉద్యోగులుగా పనిచేస్తున్నారని ఎద్దేవా చేశారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో వికృత క్రీడ ప్రారంభించారని బాల్క సుమన్ అన్నారు. జైలు లోపల కూడా తమను ఇబ్బంది పెట్టారని వెల్లడించారు. నిన్న హోలీ, ఇవాళ నా కొడుకు పుట్టిన రోజు.. ఈ టైమ్‌లో నన్ను ఇంట్లో లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎప్పుడూ కక్ష సాధింపు చర్యలకు దిగలేదని తెలిపారు. అందర్నీ కలుపుకుపోయాం తప్ప.. కక్ష సాధింపు చేయలేదని స్పష్టం చేశారు.

## మూసీ బాధితుల పక్షాన ఉంటే కక్షపూరిత కేసులు పెడుతున్నారు

**ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, వారి అనుచరులు తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదు**

**ఇలాంటి కేసులకు భయపడేది లేదు.. ఎంతకైనా సిద్ధం**

**బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రేమ్‌గౌడ్**




**గండిపేట(క్రైం మిర్రర్):** మూసీ బాధితులు, మధు పార్క్ రిడ్జ్ అపార్ట్‌మెంట్ వాసుల పక్షాన పోరాడుతున్న తమపై కక్షపూరితంగా కేసులు నమోదు చేయించడంతో పాటు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రేమ్‌గౌడ్ అన్నారు. మీరు ఎన్ని కేసులు పెట్టిన ఎన్ని ప్రలోభాలకు గురి చేసిన తాము భయపడేది లేదన్నారు. వందశాతం బాధితకులకు బీఆర్ఎస్ పార్టీ తరపున అండగా ఉంటూ పోరాడుతామని ఆయన స్పష్టం చేశారు. ఉన్నపలంగా అపార్ట్‌మెంట్ వాసులను ఇళ్లు కాళీ చేసి రోడ్డుపాలు కావాలని అధికారులు చెప్పడం సరికాదన్నారు. ప్రభుత్వం ప్రజల సంతోషానికి వెలకట్టలేదన్నారు. ప్లాటుకు ప్లాటు లేదా మార్కెట్ రేటు కట్టిస్తామనడం సరైన పద్ధతి కాదన్నారు. నేను ప్రభుత్వాన్ని అడుగుగున్న ఓల్డ్ కర్నూల్ రోడ్డు నుంచి జల్‌పల్లి వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ఇళ్లు అక్రమంగా ఆక్రమించుకోని నిర్మించుకున్నారన్నారు. అక్కడ ఏర్పాటు చేసే పార్కింగ్ స్థలాన్ని మొత్తం కబ్జా చేయడంతో ఈ దారి గూండా వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. 10--12 సంవత్సరాల నుంచి ఒక స్టే తీసుకువచ్చి ఆపడం జరిగిందన్నారు. వట్టినాగులపల్లిలో భూములు కొల్పొయిన వారికి 250 గజాల పట్టాలు ఇప్తిస్తానని చెప్పి దాదాపు 10--12 సంవత్సరాలు పూరై?తందన్నారు. అది కూడా ఇప్పించలేదన్నారు. ఇప్పుడు ఏమో కొత్తగా మూసీ బాధితులకు అండగా ఉంటామని చెబితే ప్రజలు ఎలా నమ్ముతారని అనుకుంటున్నారని ఆయన ప్రశ్నించారు. ఇప్పుడు ప్రశ్నిస్తున్న తనను టార్గెట్ చేశారన్నారు. గతంలో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ గెలుపు కోసం తాము పోరాడిన కేసులే తనపై సగానికి పైగా ఉన్నాయన్నారు. కొన్ని రోజుల క్రితం తాను ఉన్నతాధికారులను కలిసి తనపై ఉన్న కేసులపై ఎన్‌క్వైరీ చేయాలని కోరడం జరిగిందన్నారు. అవి అన్ని పాల్స్ కేసులుగా నిర్ధారణ అయ్యాయని ఈ కేసులను పూర్తిగా కోట్టి వేశారన్నారు. గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ప్రకాష్‌గౌడ్‌కు టికెట్ ఇవ్వాలని కోరుతూ నాగం జనార్ధన్‌రెడ్డి కాళ్లు కూడా పట్టుకోని బతిమిలాడానన్నారు. అందుకే ఆయనకు టికెట్ ఇచ్చారన్నారు. ఇది నిజం కాకపోతే ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ పవర్‌ఫుల్‌గా నమ్మే జహంగీర్ బాబా మసీదు వద్ద ప్రమాణం చేయడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. దమ్ముంటే మీరు కూడా రావాలని ఆయన సవాల్ విరిసారు. అక్రమ కేసులు, అబద్ధపు ఆరోపణలు చేసినంత మాత్రన తాము భయపడేది లేదన్నారు. ఎంతటి పోరాటాలకైనా సిద్ధంగా ఉంటామని ఆయన అన్నారు. ప్రజల పక్షాన ఉంటూ ప్రజల కోసం పోరాడుతామని ఆయన స్పష్టం చేశారు.



## హోలీ పండుగ పేరుతో అక్రమ వసూళ్లు చేసిన వ్యక్తి పై కేసు నమోదు

**కూకట్ పల్లి,మార్చి 04 (క్రైమ్ మిర్రర్):** కూకట్ పల్లి నియోజకవర్గం, ఖైత్లాపూర్ గ్రౌండ్ లో మార్చి 4న ‘రాధా కృష్ణ ఉత్సవ్ 2.0’ పేరుతో నిర్వహించిన హోలీ వేడుకల్లో మోసం జరిగినట్లు షీలా అర్జున్ అనే వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిర్వాహకుడు ఎన్. సాయి కుమార్ ప్రముఖ సీరియల్ నటులు వస్తారని, భోజన వసతి కల్పిస్తామని నమ్మించి టిక్కెట్లు విక్రయించారు. అయితే, హామీ ఇచ్చిన ఏ ఒక్క వసతి కల్పించకుండా ఫిర్యాదుదారు, అతని స్నేహితుల నుంచి రూ. 7,446 వసూలు చేసి మోసగించినట్లు బాధితుడు పేర్కొన్నారు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు సమగ్ర విచారణ చేపట్టారు.



## చెడుపై మంచి విజయం సాధించడమే హోలీ పండుగ

**రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జ్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి**




**గండిపేట(క్రైం మిర్రర్):** హింధు పండుగలు సంస్కృతిక, సాంప్రదాయాలకు ప్రతీకలుగా నిలుస్తాయని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జ్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. హోలీ పండుగను పురస్కరించుకోని బుధవారం పారిశుధ్య కార్మికులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి ఆయన హోలీ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అందరికి హోలీ శుభాకాంక్షలు తెలిపి ఆనందోత్సవాల మధ్య ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాధలను హోలీకా మంటలలో దహించి ఆనందాలను పంచే పండుగ హోలీ సప్తవర్ణాలు, చిరు జల్లులుగా మారి దేహాన్ని తడిపే రంగుల వేడుక హోలీ అన్నారు. భక్తిపారవశ్యంతో చిందులు వేసే వినోదాల డోలిక హోలీ అన్నారు. సనాతన ధర్మ వీరులకు హైందవ హింధు బంధువులకు ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు.

## ఇద్దరు డ్రగ్స్ విక్రేతల అరెస్టు



**గండిపేట(క్రైం మిర్రర్):** ఇద్దరు డ్రగ్స్ విక్రేతలను రాజేంద్రనగర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. బుధవారం డీసీపీ శ్రీనివాస్ విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి నిందితుల వివరాలను వెల్లడించారు. నార్కోటిక్, రాజేంద్రనగర్ పోలీసులు జాయింట్ ఆపరేషన్ చేసి ఇద్దరు విదేశీ డ్రగ్ పెడర్స్‌ని అరెస్టు చేయడం జరిగిందన్నారు. మహ్మద్ అబూరబు, హాసన్‌లు ఓమన్, పాలస్తీనా దేశాస్తులుగా గుర్తించామన్నారు. వీరి వద్ద నుంచి 25 లక్షల విలువైన 150 గ్రాములు ఎండిఎంఏ డ్రగ్స్‌తో పాటు నాలుగు మొబైల్స్ ఓ కత్తిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులపై ఎన్‌డిపిఎస్ యాక్టుతో పాటు ఆర్మ్స్ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేశామన్నారు. అబూరబు గతంలో ఆరు డ్రగ్స్ కేసుల్లో నిందితుడిగా ఉన్నాడన్నారు. ఇద్దరూ మొదట టూరిస్ట్ వీసాతో భారత్‌కి వచ్చి అనంతరం బిజినెస్ వీసాతో వచ్చారన్నారు. ఈ వీసాల గడువు కూడా ముగిసిందన్నారు. ఢిల్లీ బెస్ట్ డ్రగ్ సప్లయర్ చిడి ద్వారా వీరు డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు గుర్తించామన్నారు. ఢిల్లీ, బెంగళూరుల నుంచి వీరు డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు తెలిపారు. వీరికి డ్రగ్ పెడ్లర్స్‌తో ఉన్న సంబంధాలు, కస్టమర్ ఎవరు ఉన్నారనే అంశాలపై దర్యాప్తు చేస్తున్నామన్నారు.



# కూకట్‌పల్లి ప్రజలకు సంతోషవార్త... నల్లచెరువు పునరుద్ధరణకు శుభారంభం!





## హైడ్రా కమిషనర్ రంగనాథ్

**కూకట్ పల్లి మార్చి 04)క్రైమ్ మిర్రర్):** కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధి ప్రాంతానికి ఆహ్లాదాన్ని పంచే చారిత్రాత్మక నల్లచెరువు ఎట్టకేలకు ఈ వారంలో ప్రారంభం కానుంది. ఈ విషయాన్ని హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడించారు. పదో తేదీలోపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా నల్లచెరువు వద్దకు విచ్చేసి అభివృద్ధి పనులను ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో ఏర్పాట్లపై కమిషనర్ సమీక్ష ప్రారంభోత్సవానికి ముందుగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్వయంగా చెరువు పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్, సిఎంసి, హైడ్రా అధికారులతో కలిసి ఏర్పాట్లను సమీక్షించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మురికి కూపం నుంచి మణిహారం దాకా

ఒకప్పుడు మురికి నీరు, చెత్తతో నిండిపోయి దుర్వాసనతో ప్రజలను ఇబ్బంది పెట్టిన నల్లచెరువు నేడు హైడ్రా ఆధ్వర్యంలో అందమైన వాకింగ్ ట్రాక్‌లు, పిల్లల ఆట స్థలాలు, పచ్చదనం, విశ్రాంతి వేదికలతో అలరారుతోంది. ఇంకా అధికారికంగా ప్రారంభం కాకముందే సుమారు ఐదు కిలోమీటర్ల దూరం నుంచి ప్రజలు ఇక్కడికి వచ్చి వాకింగ్ చేస్తూ, పిల్లలతో ఆటలు ఆడుతూ ఆనందంగా గడుపుతున్నారు. నిరసనల నడుమ ప్రారంభమైన మార్పు 2024 సెప్టెంబరులో చెరువు ఆక్రమణలను తొలగించినప్పుడు పెద్ద ఎత్తున నిరసనలు వెల్లువెత్తిన విషయం తెలిసిందే. అయితే ప్రభుత్వం మద్దతుతో హైడ్రా చేపట్టిన పునరుద్ధరణ పనులు ఇప్పుడు ప్రజల ప్రశంసలు అందుకుంటున్నాయి. భూగర్భ జలాలు పెరిగి, వరదలు తగ్గుముఖం చెరువు పునరుద్ధరణతో గ్రౌండ్ వాటర్ లెవెల్ గణనీయంగా పెరిగిందని, వరద ముప్పు కూడా తగ్గిందని కమిషనర్ వెల్లడించారు. ఇది కేవలం సుందరీకరణ కాదు... పర్యావరణ పరిరక్షణకు, భవిష్యత్ తరాలకు నీటి భద్రతకు తీసుకున్న కీలక నిర్ణయమని పేర్కొన్నారు. త్వరలో ఎస్టీపీ నిర్మాణం నల్లచెరువు వద్ద త్వరలోనే ఎస్టీపీ (సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్) నిర్మాణం చేపడతామని రంగనాథ్ తెలిపారు. ప్రతి చెరువు వద్ద ఎస్టీపీ ఏర్పాటు చేయాలనే హైకోర్టు ఉత్తర్వులను కచ్చితంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. ప్రస్తుతం శుద్ధి చేయని నీటిని నేరుగా మూసీలోకి వదిలేయడం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయని, ఎస్టీపీ నిర్మాణంతో ఆ సమస్యలకు చెక్ పెట్టనున్నట్లు తెలిపారు. మరిన్ని చెరువులకు హైడ్రా పునర్జీవంత్వరలో కూకట్‌పల్లి పరిధిలోని ఐడియల్ చెరువు, అమీర్ చెరువు, చందానగర్ గంగారం చెరువు, ఈర్ల చెరువు, ఎర్రకుంట చెరువులను కూడా హైడ్రా అభివృద్ధి చేయనుంది. ఏడాది వ్యవధిలో కూకట్‌పల్లి, శేర్లింగంపల్లి పరిధిలో ఆరు చెరువులకు పైగా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. రాబోయే కాలంలో హైదరాబాద్ వ్యాప్తంగా సుమారు 25 చెరువులను హైడ్రా పునరుద్ధరించనుందని కమిషనర్ స్పష్టం చేశారు. కూకట్‌పల్లి నల్లచెరువు పునరుద్ధరణతో నగరాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, ప్రజల ఆరోగ్యం -- మూడు లక్ష్యాలు ఒకేసారి సాధ్యమం అతున్నాయి. ఇక ప్రారంభోత్సవంతో ఈ ప్రాంతం మరింత రద్దీగా మారి, ప్రజల వినోదానికి, ఆరోగ్యానికి కేంద్రబిందువుగా నిలవనుంది.



# వెంగళాయిపేట గ్రామ అంగన్వాడీ కార్యక్రమం


క్రైమ్ మిర్రర్ పెగడపల్లి: జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం వెంగళాయిపేట గ్రామంలోని ఒకటవ, రెండవ అంగన్వాడీ కేంద్రాల్లో బుధవారం రోజున మహిళా బాలింతలకు గుడ్లు, బాలా మృతం ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోకెన పెల్లి గోపాల్, కార్యదర్శి కిరణ్ బాబు, వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బి. ఆర్. ఎస్ పార్టీకి భారీ షాక్

### కాంగ్రెస్ పార్టీలో చేరిన మన్నె రాజు


### పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, వజ్రేష్ యాదవ్

**కుత్బుల్లాపూర్, మార్చి 04 (క్రైమ్ మిర్రర్):** మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా మత్స్య శాఖ ,కో-ఆపరేటివ్ చైర్మన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మన్నే రాజు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణ రాష్ట్ర




ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల పట్ల వారికీ ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డిల ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేశ్ యాదవ్ సమక్షంలో ఆయనకు పార్టీ కండువా వేసి ఘనంగా ఆహ్వానించారు. ఈ పరిణామం కుత్బుల్లాపూర్ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ కార్యక్రమం లో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా గ్రంధాలయం చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, కే .ఎం గౌరీష్, లక్ష్మ రెడ్డి, రషీద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బట్ట పాల కృష్ణ, సిద్దనోల సంజీవరెడ్డి , మైసిగారి శ్రీనివాస్, బైరీ ప్రశాంత్ గౌడ్, ఆలేటి శ్రీనివాస్ రావు, ముత్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఈఓ గా పదోన్నతి పొందిన ఏలూరి గారికి ఘన సన్మానం



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి :** డిప్యూటీ సీఈఓ గా పదోన్నతి పొందిన టీజీవో రాష్ట్ర అధ్యక్షులు మరియు టి ఈ జేఏసీ రాష్ట్ర సెక్రెటరీ జనరల్ ఉద్యోగుల పెన్నిధి ఉద్యమాల సారధి ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ గౌరవ శ్రీ ఏలూరి శ్రీనివాసరావుని మర్యాదపూర్వకంగా టిఎన్జీవోఎస్ ఖమ్మం జిల్లా ప్రచార కార్యదర్శి ఎర్రమళ్ళ శ్రీనివాసరావు మాజీ కల్లూరు యూనిట్ అధ్యక్షులు సవర్జెన్ పాల్ లు కలిసి సన్మానించడం జరిగింది అనంతరం వారిని ఉద్దేశించి ఏలూరు శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉద్యోగి ఐక్యంగా ఉండి బాధ్యతగా పనిచేసి మన హక్కులను సాధించుకోవాలని అన్నారు ప్రతి ఉద్యోగి ఉద్యోగ సంఘాలు ఇచ్చే ప్రతి కార్యక్రమంలో పాల్గొని సంఘాన్ని బలోపేతం చేయాలని సూచించారు ఉద్యోగులకు రావలసిన పెండింగ్ బిల్స్ ల కు ప్రభుత్వం ఇప్పుడు ఇచ్చే నిధులు కాకుండా పెంచి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు ఉద్యోగ సంఘాలు ఐక్యంగా ఉండి ఈ హెచ్ ఎస్ ద్వారా హాస్పిటల్స్ లలో క్యాష్ లెస్ ట్రీట్మెంట్ ప్రతి ఉద్యోగి మరియు పెన్షనర్స్ పొందే విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరారు ఉద్యోగులకు రావలసిన ప్రమోషన్స్ విషయంలో ప్రభుత్వంతో మాట్లాడి వచ్చే విధంగా ప్రయత్నం చేస్తానని అన్నారు ప్రతి ఉద్యోగి బాధ్యతగా పనిచే సి ప్రజలకు సేవ చేయాలని ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందే విధంగా పనిచేయాలని సూచించారు



# మహోన్నత చరిత్రకు ప్రతీక 'గాంధారి ఖిల్లా'

### భాగం--1 పుస్తకావిష్కరణలో ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్

**మంచిర్యాల మార్చి 4 (క్రైమ్ మిర్రర్) :** మందమర్రి మండలంలోని గాంధారి ఖిల్లా ప్రాంతం మహోన్నత చారిత్రక వైభవాన్ని కలిగి ఉందని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ పేర్కొన్నారు. బుధవారం ఉట్నూర్ ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కార్యాలయ చాంబర్‌లో 'గాంధారి ఖిల్లా చరిత్ర భాగం--1' పుస్తకాన్ని .ఆదివాసీ నాయకపోడు ప్రతినిధులు కొమ్మ భీమన్న, నాల్నేని రమణ, పుస్తక రచయిత మేసినేని రాజన్నలతో కలిసి పుస్తకాన్ని ఆవిష్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పూర్వకాలంలో ఈ ప్రాంతంలో పాండవులు పర్యటించినట్లు చారిత్రక ప్రస్తావనలు ఉన్నాయని తెలిపారు. గిరిజనులు పాండవులను ఆరాధ్య దైవాలుగా కొలుస్తారని వివరించారు. తెలంగాణలో వనదేవతలను ఆరాధించే సంప్రదాయం విశేష ప్రాచుర్యం పొందిందని, అదే క్రమంలో గాంధారి ఖిల్లా మైసమ్మను స్థానిక గిరిజనులు దేవతగా పూజిస్తారని చెప్పారు. గాంధారి ఖిల్లా ప్రాంత చరిత్ర, వైభవాన్ని భావితరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతో పుస్తక రచన చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ సాకేర సర్పంచ్, పుస్తక సహాయ రచయిత దయనేని రమేష్, ఆదివాసి నాయకపోడు సాంస్కృతిక కళా అభివృద్ధి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సంస్థాన్ లో టీ తాగుతూ ప్రజలతో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి





**సంస్థాన్ నారాయణపురం, మార్చి 04(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు నుండి హైదరాబాద్ కు బయలుదేరుతూ మార్గమధ్యంలో సంస్థాన్ నారాయణపురం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి స్థానిక చౌరస్తాలో ఆపి టీ తాగుతూ ప్రజలతో కార్యకర్తలతో కాసేపు సరదాగా ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు మెంబర్లు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పలు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు, పెన్నుల పంపిణీ

### నేటి బాలలే రేపటి పౌరులు

### బొంగులూరి కిషోర్ రెడ్డి

**కుత్బుల్లాపూర్, మార్చి 04 (క్రైమ్ మిర్రర్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలలో దుండిగల్, గాగిల్లాపూర్ మల్లంపేట్, బౌరంపేట్, బహదూర్ పల్లి పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను పెన్నులను బి కే ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం 10వ తరగతి తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థిని విద్యార్థులకు ముందుగా శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రధమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన వారికి తమ ట్రస్ట్ ద్వారా బహుమతులు ఆర్థిక ప్రోత్సాహం అందజేస్తామని తెలియజేశారు. అదేవిధంగా మధ్యతరగతి పేద విద్యార్థులకు అండగా ఉండి వారి




చదువుకు అన్ని విధాల బికేఆర్ ట్రస్ట్ అండగా ఉంటుందని తెలియజేశారు. విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి విద్యార్థుల సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు నవీన్ రెడ్డి, మాజీ సర్పంచ్ కావలి గణేష్, మల్లేష్ యాదవ్, ఏఆర్ సాధు యాదవ్, బెంబిడి మహేందర్ రెడ్డి, విజయ్ గౌడ్, వేణు కుమార్, శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి, పిట్ల శ్రీనివాస్, ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# హైదర్ నగర్ డివిజన్ రామ్ నరేష్ నగర్ కాలనీ లో అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు

**జిహెచ్ఎంసి నుండి ఎలాంటి అనుమతులు పొందకుండా నిర్మిస్తున్న భారీ అక్రమ నిర్మాణం**

**ఈ నిర్మాణాలు అధికారులకు కనబడట్లేదా..? అధికారుల కనుసనల్లో జరుగుతుందా..?**

**విజిలెన్స్ అధికారులు ఏం చేస్తున్నారు..?**

**అక్రమ నిర్మాణాలకు అండగా టౌన్ ప్లానింగ్ అధికారులు వత్తాసు పలుకుతున్నారా..?**

**ఒక్కో అదనపు అంతస్తుకు ఒక రేటు... ఇవ్వకపోతే కూల్చివేతలు**

**అవినీతి సామ్రాజ్యంగా మారిన టౌన్ ప్లానింగ్ అధికారుల తీరు**



**కూకట్ పల్లి, మార్చి 04 (క్రైమ్ మిర్రర్) :** ఆల్విన్ కాలనీ సర్కిల్ 51 పరిధిలో అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్న అధికారులు మాత్రం మౌనం పాటిస్తున్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలో రామ్ నరేష్ నగర్ కాలనీలో అక్రమ నిర్మాణాలు అడ్డగోలుగా వెలుస్తున్న అధికారుల మౌనం వెనుక ఆంతర్యం ఏమిటి..? అధికారుల వైఫల్యమా..? లేదా నిర్మాణదారుడు వద్ద నుండి అమ్యమ్యాలు తీసుకొని అక్రమ నిర్మాణదారులకు వత్తాసు పలుకుతున్నారా...? అధికారులు అవినీతికి పాల్పడితే వారిపై ఓ కన్నేసి వారి ఆట కట్టించాల్సిన విజిలెన్స్ అధికారులు అవినీతి సిబ్బందితో జతకట్టారేమో అని అంటున్నారు. అధికారులు మారిన, సిబ్బంది మారిన, టౌన్ ప్లానింగ్ విభాగంలో మాత్రం అక్రమ దందాపర్వం మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా కొనసాగుతుంది. అదను ఉన్నప్పుడే దొరికినంత దోచుకో దోచుకుంది దాచుకో అన్నట్టుగా ఒక్కో అదనపు ఫ్లోర్ కు ఒక్కో రేటు నిర్ణయించి అక్రమ నిర్మాణాలకు అండగా ఉంటున్న అధికారులు చూసి చూడనట్టుగా వదిలేస్తున్నారు. విజిలెన్స్ అధికారులు సైతం అవినీతికి పాల్పడుతున్న వారిపై నిఘా ఉంచి చర్యలు తీసుకోలేకపోతున్నారని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు.

**అక్రమ నిర్మాణదారులతో బేరసారాలు**

ఆల్విన్ కాలనీ సర్కిల్ 51 పరిధిలోగల హైదర్ నగర్ డివిజన్ రామ్ నరేష్ నగర్ లో ఏకంగా జి ప్లస్ 5 పెంట్ హౌస్ భవనాన్ని నిర్మిస్తున్నాడు. ఈ అక్రమ నిర్మాణాదారుడు జిహెచ్ఎంసి నుండి ఎలాంటి అనుమతులు పొందకుండా, సెట్ బ్యాక్ లు లేకుండా అక్రమ నిర్మాణాన్ని నిర్మిస్తున్నాడు. టౌన్ ప్లానింగ్ అధికారులు ఈ నిర్మాణాలపై చర్యలు ఎందుకు తీసుకోవట్లేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణానికి టౌన్ ప్లానింగ్ అధికారులే వత్తాసు పలుకుతున్నారని స్థానిక ప్రజలు గుసగుసలాడుతున్నారు. సదరు నిర్మాణదారులకు ఒక నోటీసు ఇచ్చి తదనంతరం టౌన్ ప్లానింగ్ సిబ్బంది బెరసారాలు చేస్తున్నారని స్థానికులు చర్చించుకుంటున్నారు. అలా వచ్చిన ముడుపులలో తిలాపాపం తలా కొంచెం అన్నట్టుగా అధికారులకు అందుతుందని వినికిడి. అక్రమ నిర్మాణదారులకు టౌన్ ప్లానింగ్ అధికారులు ఒక్కో ఫ్లోర్ కు ఒక్కో రేటు తీసుకుంటున్నారని స్థానికులు గుసగుసలాడుకుంటున్నారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి అధికారులు ఈ అక్రమ నిర్మాణాలపై స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు.



## బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ( సిఎం ఆర్ ఎఫ్ )చెక్కుల పంపిణీ

**ఎమ్మెల్సీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాత మధుసూదన్ ఆధ్వర్యంలో**

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి:** బుధవారం నాడు ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం 'తెలంగాణ భవన్' నందు, ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ సిఫారసు తో ముఖ్యమంత్రి సహాయనిధి ( సి ఎం ఆర్ ఎఫ్ ) చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా 23 మంది లబ్ధిదారులకు మొత్తం 7,72,500.00 రూపాయల విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ మాట్లాడుతూ, "తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు రాష్ట్రానికి చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి కొనియాడారు. కేసీఆర్ హయాంలో ప్రవేశపెట్టిన పథకాలు నేటికీ సామాన్యులకు భరోసానిస్తున్నాయని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా ఆపదలో ఉన్న పేదలకు వైద్యం కోసం అందే సహాయనిధి ఒక వరం లాంటిదని వారు అభిప్రాయపడ్డారు". ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, భాషబోయిన వీరన్న, కనగాల వెంకటరావు, వాచేపల్లి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జ్యోతి రెడ్డి అయ్యప్ప రెడ్డి పాల్గొన్నారు. వీరితో పాటు ఉద్యమకారులు పగడాల నరేందర్, లింగబోయిన సతీష్, మరియు పార్టీ నాయకులు బలుసు మురళీకృష్ణ, లెనిన్ చౌదరి, మహమ్మద్ రఫీ, పేరం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియల్లో పాల్గొన్న డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పుల యాదయ్య కుమార్తె ఐశ్వర్య మనవరాలు ఝాన్సీ మనుమడు పండు మృతి చెందడంతో బుధవారం కాంగ్రెస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి యాదయ్య కుటుంబాన్ని ఓదార్చి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సామ రాంరెడ్డి మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ రసూల్ నాయకులు పులిపలుపుల రాములు, గ్రామ ప్రజలు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధారహిత వాఖ్యలు చేస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊరుకోరు

**మున్సిపల్ చైర్మన్ పందిరి గీత**



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** నకిరేకల్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని చిట్యాల కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ పందిరి గీత పేర్కొన్నారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రస్తుత ఎమ్మెల్యే వేముల వీరేశంపై సోషల్ మీడియాలో చేసిన ఆరోపణలను ఆమె తీవ్రంగా ఖండించారు. చిట్యాల మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, వరుస ఎన్నికల్లో ఓటములు ఎదుర్కొంటున్న కారణంగా తన రాజకీయ ఉనికిని కాపాడుకునేందుకు చిరుమర్తి లింగయ్య నిరాధారణ ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో అనేక శిలాఫలకాలుఅలంకారప్రాయంగా మిగిలిపోయాయని గుర్తుచేశారు. ప్రజాస్వామ్యంలో ఒక్క ఓటుతో గెలిచినా, ఎక్కువ మెజారిటీతో గెలిచినా అది గెలుపేనని స్పష్టం చేశారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన వ్యక్తి చట్టాలపై అవగాహనతో మాట్లాడాల్సిందిపోయి, గెలిచిన ప్రజాప్రతినిధులను తక్కువ చేసి మాట్లాడటం సమంజసం కాదని అన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే వేముల వీరేశం మహిళలకు ప్రాధాన్యం ఇస్తూ చిట్యాల మున్సిపాలిటీలో చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను మహిళలకు కేటాయించడం ఆయన మహిళా సాధికారతకు కట్టుబాటుని సూచిస్తుందని తెలిపారు. ఇలాంటి నాయకుడిపై ఆధారహితవాఖ్యలు చేస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఊరుకోబోరని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు, కనకదుర్గ ఆలయ చైర్మన్ ఆంజనేయులు, సీనియర్ నాయకులు పాటి నర్సిరెడ్డి, పాటి మాధవరెడ్డి, కౌన్సిలర్లు కోనేటి ఎల్లయ్య, కుక్కల శ్రీలత , మునగాల సందీప తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయ నగర్‌లో ఘనంగా హోలీ సంబరాలు: రంగుల కేరింతలతో సందడిగా మారిన వీధులు





**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** కాటేదాన్ డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్‌లో హోలీ పండుగ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. వసంత కాల ఆగమనానికి గుర్తుగా జరుపుకునే ఈ రంగుల పండుగను కాలనీ వాసులందరూ ఐకమత్యంతో, ఉత్సాహంగా జరుపుకున్నారు. చిన్నా పెద్దా తేడా లేకుండా కాలనీ ప్రజలందరూ ఒకరికొకరు రంగులు పూసుకుంటూ, శుభాకాంక్షలు తెలుపుకుంటూ సందడి చేశారు. హోలీ పాటల మధ్య చిన్నారుల కేరింతలు, నృత్యాలతో మార్కండేయ నగర్ వీధులన్నీ రంగులమయంగా మారాయి. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రముఖులు గద్దె కృష్ణ, పగిడిమర్రి సూర్యనారాయణ, విడెం రమేష్, కోట శ్యాం కుమార్ మాట్లాడుతూ.. హోలీ పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని, మన మధ్య ఉన్న మనస్పర్థలను వీడి అందరూ సోదరభావంతో మెలగాలని పిలుపునిచ్చారు. జీవితాల్లో సుఖశాంతులతో ఐశ్వర్యం మరియు సంతోషాన్ని తీసుకురావాలని అన్నారు. రంగులు చల్లుకుంటూ హోలీ హోలీ అంటూ కేరింతలు కొట్టారు ప్రతి సంవత్సరం వేడుకలను ఆనవాయితీగా నిర్వహిస్తున్నామని ఈసారి కూడా అత్యంత ఉత్సాహంగా హోలీ వేడుకలు జరుపుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో వీడెం రమేష్, కుమార్, ఉడుత సురేష్, కోట పవన్ కుమార్, రావుల నవీన్, బానసోల శివ, గంజి విజయ్, శశి రాజ్, బాత్కువిజయ్ యాదవ్,కోట గీతిక ,కోట విష్ణు ప్రియ, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు ఆమనగల్లు జాతరలో అపశ్రుతి..!

**పలువురి భక్తులకు తీవ్రగాయాలు**

**అగ్నిగుండం దాటుతున్న క్రమంలో ఘటన**

**చాకచక్యంగా స్పందించిన వేములపల్లి, మాడుగులపల్లి ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది**





**క్రైమ్ మిర్రర్,వేములపల్లి ప్రతినిధి:** ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన నల్గొండ జిల్లా, వేములపల్లి మండలం పరిధిలోని ఆమనగల్లు గ్రామంలో కొలువుదీరిన శ్రీపార్వతి రామలింగేశ్వర స్వామి జాతరలో బుధవారం తెల్లవారు జామున 4గంటల ప్రాంతంలో ప్రమాదవశాత్తు అపశృతి చోటుచేసుకుంది. భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారమైన శ్రీపార్వతి రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రతి ఏడు హోలీ పండుగ పర్వదినాన పెద్ద ఎత్తున జాతర నిర్వహిస్తారు. మంగళవారం మొదలైన జాతరకు జిల్లాతో పాటు వివిధ మండలాల, గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీంతో జాతర కన్నుల పండువగా కొనసాగింది. ప్రసిద్ధ ఆధ్యాత్మిక కేంద్రంగా విలసిల్లుతున్న శ్రీపార్వతి రామలింగేశ్వర స్వామి జాతరలో ఎన్నడూ ఇలాంటి ఘటనలు చోటు చేసుకోలేదని గ్రామస్తులు, భక్తులు ఆవేదన చెందుతున్నారు. జాతరలో ప్రతి సంవత్సరంలాగానే అగ్నిగుండం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్వామివారి పల్లకి అగ్నిగుండం దాటుతుండగా పల్లకి వెనకాలే దాటడానికి ప్రయత్నించిన భక్తులు తన మొక్కుల్లో భాగంగా అగ్ని గుండం దాటుతున్న క్రమంలో పలువురు అగ్నిగుండంలో పడి పోయారు. దీంతో పలువురికి తీవ్రగాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

**స్పందించిన ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది... తప్పిన పెను ప్రమాదం...**

జాతర భక్తులతో కిటకిటలాడుతుంది. ఉన్నట్టుండి ఒక్క సారిగా జాతరలో భయంకరమైన అరుపులతో ఆ ప్రాంతం వాతావరణం దద్దరిల్లింది. ఏం జరుగుతుందో తేరుకునేలోపే ప్రమాదం చోటు చేసుకుంది. జాతరలో బుధవారం తెల్లవారు జామున అగ్నిగుండం దాటుతున్న క్రమంలో పలువురు భక్తులు ప్రమాదవశాత్తు అదుపు తప్పి పడిపోయారు. దీంతో వారి పై నుంచే మిగితా భక్తులు దాటివేళ్లారు. దీంతో బందో బస్తు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది, వేములపల్లి ఎస్సై వెంకటేశ్వర్లు, మాడుగులపల్లి ఎస్ఐ కృష్ణయ్య లు......ఏ మాత్రం ఆలస్యం చేయకుండా మెరుపు వేగంతో స్పందించారు. తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా వారిని అగ్నిగుండం నుంచి బయటికి తీశారు. పోలీసులు స్పందించిన తీరును అక్కడున్న భక్తులతో పాటు పలువురు అభినందనలు తెలిపారు...

# తప్పు ఎవరిది? శాపం ఎవరికి?

**అభివృద్ధి ముసుగులో పేదవాడిపై బుల్డోజర్ల దాడి**

**వ్యవస్థ నిర్లక్ష్యానికి బలి అవుతున్న సామాన్యుడు**





**హైదరాబాద్, మార్చి 04(క్రైమ్ మిర్రర్):** అభివృద్ధి అంటే ఏమిటి? నగరాల సుందరీకరణా? లేక ప్రజల కన్నీళ్లపై నిర్మించే సౌధాలా? ప్రస్తుతం తెలంగాణలో జరుగుతున్న వరుస కూల్చివేతలు ఈ ప్రశ్నలను ప్రజల గొంతులోంచి వినిపిస్తున్నాయి. మూసీ పునరుద్ధరణ, చెరువుల సంరక్షణ, ఎఫ్‌టీఎల్ , పరిధుల గుర్తింపు, బఫర్ జోన్ల పరిరక్షణ... ఇవన్నీ వినడానికి మంచివైన లక్ష్యాలే కావచ్చు. కానీ వాటి అమలులో కనిపిస్తున్న తీరు మాత్రం సామాన్యుడిని తీవ్ర అభద్రతాభావంలోకి నెట్టేస్తోంది. అక్రమ నిర్మాణాలను తొలగించడం తప్పు కాదు. చట్టాన్ని అమలు చేయడం ప్రభుత్వ బాధ్యతే. కానీ ఆ చట్టాన్ని అమలు చేసే విధానం ప్రశ్నార్థకంగా మారితే, అభివృద్ధి అనే మాటే ప్రజలకు భయపెట్టే పదంగా మారుతుంది. దశాబ్దాలుగా మౌనం వహించిన అధికార యంత్రాంగం, ఇప్పుడు ఒక్కసారిగా బుల్డోజర్లతో రంగంలోకి దిగడం వెనుక ఉన్న అసలు కారణం ఏమిటి అన్న ప్రశ్న ఇప్పుడు ప్రజల ముందుంది.

**వ్యవస్థ చేసిన తప్పుకు... సామాన్యుడికి శిక్షా?**

ఒక ఇల్లు ఒక్క రోజులో పుట్టదు. అది ఒక కుటుంబం జీవితకాల పొదుపు, అప్పుల భారంతో కూడిన ప్రయాణం, ఎన్నో కలల సమాహారం. కానీ ఒక ఉదయం బుల్డోజర్ వచ్చి ఆ గోడలను కూల్చేసినప్పుడు కేవలం ఇటుకలు, సిమెంట్ మాత్రమే కాదు... ఒక కుటుంబం భద్రతాభావం, భవిష్యత్తు కూడా శిథిలమవుతుంది. లే అవుట్లు ఆమోదించినప్పుడు, రిజిస్ట్రేషన్లు జరిగినప్పుడు, విద్యుత్, నీటి కనెక్షన్లు ఇచ్చినప్పుడు ఎక్కడికి పోయాయి ఈ నిబంధనలు? నిర్మాణ సమయంలో చూసీచూడనట్లు వ్యవహరించిన అధికారులు ఇప్పుడు అకస్మాత్తుగా చట్టం పేరు చెప్పడం ఎంతవరకు న్యాయం? వ్యవస్థాపరమైన లోపానికి ఇప్పుడు సామాన్యుడు శిక్ష అనుభవించడం ప్రజాస్వామ్యానికి తగిన దృక్పథమా?

**వెలుగుమట్ల భూదాన్ భూములు -- నమ్మకం కూలిపోయిన వైనం**

ఖమ్మం జిల్లా వెలుగుమట్ల గ్రామంలో జరిగిన కూల్చివేతలు ఈ సమస్యకు ఒక స్పష్టమైన ఉదాహరణగా నిలిచాయి. దశాబ్దాలుగా భూదాన్ భూముల్లో నివసిస్తున్న కుటుంబాలకు అకస్మాత్తుగా "ఇది మీది కాదు" అని చెప్పి, వందలాది పోలీసులతో బుల్డోజర్లు దింపడం అక్కడి ప్రజలను దిక్కుతోచని పరిస్థితిలోకి నెట్టేసింది.

ప్రభుత్వాన్ని నమ్మి దశాబ్దాలుగా అక్కడ జీవిస్తున్న కుటుంబాలకు కనీసం పునరావాసం కల్పించకుండా ఇళ్లను కూల్చివేయడం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఒకప్పుడు వ్యవస్థే అనుమతించిన నివాసాలు, ఇప్పుడు అక్రమాలుగా ఎలా మారాయి? ఈ ప్రశ్నకు సమాధానం చెప్పాల్సింది కూడా అదే వ్యవస్థ.

**సుందరీకరణ' ముసుగులో జీవితాలు ఛిద్రం**

హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దే క్రమంలో మూసీ నదిని శుద్ధి చేయడం అవసరమే. చెరువులను కాపాడటం కూడా అవసరమే. కానీ ఈ ప్రక్రియలో నది ఒడ్డున దశాబ్దాలుగా నివసిస్తున్న కుటుంబాల జీవితాలను పూర్తిగా విస్మరించడం సరైన దృక్పథమా? అభివృద్ధి పేరుతో నివాసాలను కూల్చివేస్తున్నప్పుడు వారికి ప్రత్యామ్నాయ గృహాలు ఎక్కడ? జీవనాధారాలు కోల్పోయిన కుటుంబాల బాధను ఎవరు పంచుకుంటారు? మనుషుల కన్నా నగర సుందరీకరణే ముఖ్యమా? అనే ప్రశ్న ఇప్పుడు సమాజం ముందుంది.

**చట్టం అందరికీ సమానమేనా?**

కూల్చివేతలలో కనిపిస్తున్న మరో వింత ఏమిటంటే --- పేదవాడి చిన్న ఇల్లు, రేకుల షెడ్ విషయంలో కఠినత్వం కనిపిస్తే, ధనవంతుల ఫార్మ్‌హౌస్‌లు, భారీ గేటెడ్ కమ్యూనిటీల విషయంలో మాత్రం నిశ్శబ్దం కనిపించడం. చట్టం అందరికీ సమానమని చెబుతూనే, అమలులో కనిపిస్తున్న ఈ వివక్ష ప్రజాస్వామ్యంపై సామాన్యుడి నమ్మకాన్ని దెబ్బతీస్తోంది. బడాబాబుల అక్రమాలకు పచ్చజెండా... పేదవాడి గూడుకు బుల్డోజర్ --- ఇదేనా సుపరిపాలన?

**ప్రభుత్వానికి ఆత్మపరిశీలన అవసరం**

కేవలం గోడలను కూల్చడం అభివృద్ధి కాదు. ప్రజల నమ్మకాన్ని కాపాడటమే నిజమైన అభివృద్ధి. అందుకే ప్రభుత్వం ఈ విషయంలో కొన్ని కీలక నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. శ్వేతపత్రం విడుదల చేయాలి: ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లు, ప్రభుత్వ భూములు, భూదాన్ భూములపై స్పష్టమైన మరియు పారదర్శకమైన శ్వేతపత్రాన్ని విడుదల చేయాలి.

**పునరావాసం కల్పించాలి:** ఇల్లు కోల్పోయిన ప్రతి కుటుంబానికి ప్రత్యామ్నాయ గృహాలు, సరైన నష్టపరిహారం అందించాలి.

**బాధ్యులపై చర్యలు:** తప్పుడు అనుమతులు ఇచ్చిన అధికారులు, అక్రమాలకు సహకరించిన రెవెన్యూ మరియు మున్సిపల్ యంత్రాంగంపై కఠిన చర్యలు తీసుకోవాలి. అభివృద్ధి కావాలి. నగరాలు బాగుపడాలి. కానీ అది ప్రజల కన్నీళ్లపై నిర్మించబడకూడదు. వ్యవస్థ చేసిన పాపానికి సామాన్యుడు శాపం అనుభవించకూడదు. ప్రభుత్వం కళ్లు తెరవాలి, మానవీయ దృక్పథంతో సమస్యను పరిష్కరించాలి. లేకపోతే ఈ బుల్డోజర్లు ఇళ్లను మాత్రమే కాదు... ప్రజల మనసుల్లో ప్రభుత్వంపై ఉన్న నమ్మకాన్ని కూడా శాశ్వతంగా కూల్చివేస్తాయి.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**క్రైమ్ మిర్రర్, పాలకీడు :** లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో పాలకీడు మండలం యల్లాపురం గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు గుండ్రెడ్డి సైదిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ పెరుమాళ్ల సురేష్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాల ద్వారా పేదలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడమే కాకుండా, సూర్యాపేట లయన్స్ క్లబ్ ఆసుపత్రిలో ఉచిత కంటి శస్త్ర చికిత్సలు అందిస్తున్నారని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బండారు స్వాతి, లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి షేక్ యూసుఫ్, క్లబ్ సభ్యులు బాల వెంకటేశ్వర్లు, గంధం శావయ్య, ఉపాధ్యాయులు గంధం ధర్మరాజు, షేక్ అబూబకర్ సిద్దిక్, వైద్య సిబ్బంది కావ్య, సరిత తదితరులు పాల్గొన్నారు. శిబిరానికి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు.

## నూతన కలెక్టర్ ని మర్యాద పూర్వకంగా కలిసిన టీజేయూ జిల్లా కమిటీ

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి04:** నూతనంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన అనురాగ్ జయంతిని మర్యాదపూర్వకంగా కలిసి



శాలువాతో సత్కరించి, పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా వారితోపాటు జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, జిల్లా కార్యదర్శి గుర్రం మల్లేష్, జిల్లా ఉపాధ్యక్షులు గట్టికొప్పుల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు అవిశెట్టి మధు, తదితరులు పాల్గొన్నారు.

## మోకిలా తాండ గ్రామ సర్పంచ్గా వర్త్య శాంతమ్మ రీజాయినింగ్

**బాధ్యతలు అప్పగించాలంటూ అధికారులకు కోర్టు ఉత్తర్వులు**

**బూటకపు ఆరోపణలతో సస్పెండ్ చేయించారు : శాంతమ్మ**



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** ఆరోపణలతో అభివృద్ధిని ఎవరు అడ్డుకోలేదని మరోసారి రుజువైందంటూ మోకిలా తాండ గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఓటమిని జీర్ణించుకోలేని కొంతమంది చేసిన పనులకు తెలంగాణ హైకోర్టు మొట్టికాయలు వేసింది. తిరిగి వర్త్య శాంతమ్మను పదవిలో కొనసాగాలని కోర్టు జిల్లా కలెక్టర్కు ఉత్తర్వులు జారీ చేసింది. నిజ నిజాలు ప్రజలు గ్రహిస్తూనే ఉంటారని, బెదిరింపులు అసత్య ఆరోపణలతో ఏం చేయలేరని గ్రామస్తులు అన్నారు. రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి మండలం మోకిల తండా గ్రామపంచాయతీ సర్పంచ్గా వర్త్య శాంతమ్మను తిరిగి పదవిలో కొనసాగాలని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ప్రభుత్వాస్తులకు నష్టం కలిగించడం, పంచాయతీ స్థలంలో మొక్కలను ధ్వంసం చేయడం వంటి ఆరోపణలతో సస్పెండ్ కాబడిన శాంతమ్మ హైకోర్టును ఆశ్రయించారు. విచారణ అనంతరం హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. కలెక్టర్ ఆదేశాల మేరకు పెండింగ్ విచారణ కొనసాగుతున్నప్పటికీ ఆమెను సర్పంచిగా బాధ్యతలు స్వీకరించాలని వెంటనే ఉపసర్పంచ్ నుంచి శాంతమ్మ సర్పంచ్ బాధ్యతలను తీసుకోవాలని కోర్టు సూచించింది. ఈ మేరకు చర్యలు చేపట్టాలని జిల్లా, మండల, గ్రామ అధికారులకు కోర్టు సూచించింది. ఈ సందర్భంగా శాంతమ్మ మాట్లాడుతూ నిజం ఎప్పటికైనా గెలుస్తుందని ఎల్లప్పుడూ తనను గెలిపించిన ప్రజల కోసం సేవ చేసేందుకు ముంటానన్నారు. గ్రామ ప్రజల తీర్పుతో గెలిచామని, వారి అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముందుకుసాగుతానన్నారు. । ×

## కోదాడ నియోజక వర్గాన్ని వ్యవసాయంలో సస్యశ్యామలం చేస్తాము

**రెడ్లకుంట ఎత్తిపోతల ప్రాజెక్టును మే నెల చివరి వరకు నిర్మాణ పనులను పూర్తి చేయాలి**

**రాష్ట్ర ఆహార పౌరసరఫరాల మరియు నీటిపారుదల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి..**




**కోదాడ మార్చి 04 (క్రైమ్ మిర్రర్):** కోదాడ: రెడ్లకుంట ఎత్తిపోతల పథకం నిర్మాణ పనులు వేగం పెంచాలని, నాణ్యతా ప్రమాణాల్లో రాజీ పడవద్దని మే నెల చివరి వరకు ఎత్తిపోతల పథకం నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులను ,కాంట్రాక్టర్ లను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. బుధవారం పాలేరు వాగుపై రెడ్లకుంట వద్ద నిర్మిస్తున్న రెడ్ల కుంట ఎత్తిపోతల పథకం నిర్మాణ పనులను అధికారులతో కాంట్రాక్టర్లతో కలిసి పరిశీలించారు. తదుపరి మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ బలహీన వర్గాల ప్రజలకు మేలు చేసేందుకే ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో నియోజక వర్గంలో పలు ఎత్తిపోతల పథకం నిర్మాణ పనుల ప్రాజెక్టులు చేపట్టామని, రెడ్ల కుంట వద్ద రూ.14 కోట్ల రూపాయలతో ఎత్తిపోతల పథకాన్ని చేపట్టామని , ఈ పథకం ద్వారా నల్లబండగూడెం, కాపుగల్లు, రెడ్ల కుంట పరిధిలో 4,500 ఎకరాలకు సాగునీరు అందుతుందని అలాగే గ్రామాలలో త్రాగునీరు కూడ అందించడం జరుగుతుందని, ప్రాజెక్టు భూసేకరణ నిమిత్తం 3 ఎకరాల 39 కుంటల భూమి సేకరించి రైతులకు 2 కోట్లు చెల్లించనైనదని, ఈ ఖరీఫ్ సీజన్లో దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణలో అత్యధిక వరి పంట పండి రికార్డ్సు సృష్టించినదని, మొత్తం 72 లక్షల మెట్రిక్ టన్నుల వరి పండినదని, రైతుల నుండి కొనుగోలు, బోనస్ మొత్తము కలిపి రూ.19,800 కోట్లు చెల్లించామని, రాజకీయాలకు అతీతంగా కోదాడ, హుజూర్నగర్ రెండు నియోజకవర్గాలను అభివృద్ధి చేస్తామని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ సిఇ, రమేష్,ఆర్డిఓ సూర్య నారాయణ, నీటిపారుదల అధికారులు, గుత్తందారులు, అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





## గద్దర్ విగ్రహా ఆవిర్భావ సభ కరపత్రం ఆవిష్కరణ

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తి పట్టణంలో మార్చి 8న ప్రజాయుద్ధ నౌక గద్దర్ విగ్రహావిష్కరణ సందర్భంగా బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ రత్నమాల ఆనంద్ కుమార్ నివాసంలో కరపత్రాలు ఆవిష్కరించారు. పీడిత ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన వారు గద్దర్ అని ఈ సందర్భంగా చైర్మన్ కొనియాడారు. మార్చి 8న జరిగే గద్దర్ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆవిష్కరణ కమిటీ చైర్మన్ శర్మ, జేఏసీ చైర్మన్ సదానంద గౌడ్, బొజ్జన్న గోపాల్, సంజీవ, రజిత, నర్సింలు, పడకంటి వెంకటేష్, మహేశ్ పాల్గొన్నారు.

## డీసిఎల్ లో 55 వ జాతీయ భద్రతా వారోత్సవాలు

**ప్రారంభించిన జీఎం నాగమల్లేశ్వర రావ్**



**క్రైమ్ మిర్రర్, పాలకీడు :** సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం, భవానిపురం సున్నపురాయి గని " డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ కర్మాగారం" లో 55 వ జాతీయ భద్రతా వారోత్సవాలను బుధవారం డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ ఎస్ నాగమల్లేశ్వర రావ్, సేఫ్టీ కమిటి జనరల్ సెక్రటరి పి.యస్.రావ్ లు సంయుక్తంగా జెండా ఎగురవేసి, కంపెని కార్మికులు, స్టాఫ్, సెక్యూరిటి సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన, భద్రతా శపథం చేసి వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ చీఫ్ జనరల్ మేనజర్ ఎస్.నాగ మల్లేశ్వర రావ్ మాట్లాడుతూ 2026 సంవత్సరపు జాతీయ భద్రతా నినాదం అయిన " భద్రతను పెంపొందించటానికి ప్రజలను నిమగ్నం చేయండి మరియు విద్యావంతులుగా మార్చి శక్తివంతులను చేయండి "అనే నినాదం గురించి వివరిస్తూ భద్రతను పెంపొందించే విషయం లో ప్రజలను విద్యావంతులను చేయటం,వారికి భద్రత యొక్క అవగాహనను కల్పించటం ద్వారా సమాజంలో, పని ప్రదేశాల వ్యవస్థలో లోపాలు తలెత్తి ప్రమాదాలు జరుగకుండా నివారించేట్లు, ఆకస్మిక ప్రమాదాలను సయితం సమర్ధవంతంగా ఎదుర్కొనేట్లు ప్రజలను శక్తివంతులుగా మార్చి ప్రజల భాగస్వామ్యంతో వ్యవస్థను పటిష్టం చేయాలని తెలిపారు, డెక్కన్ సిమెంట్స్ కర్మాగారం 2026 వ సంవత్సరానికి గాను భారత ప్రభుత్వ జాతీయ భద్రతా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పోటీలలో పాల్గొని రాష్ట్ర స్థాయిలో బహుమతులు సాధించి విశిష్టమైన గుర్తింపును పొందినదని తెలియచేసారు. ఇట్టి 55 వ జాతీయ భద్రతా వారోత్సవాలలో పాల్గొన్న అందరికి డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ యాజమాన్యం తరపున స్వీట్లు అందజేసారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.